www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 362 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Wednesday, April, 15, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## హర్మ్యూజ్ బ్లాకేడ్ కు 15 అమెరికా
# యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లు

- ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లు కూడా మోహరించిన అమెరికా
- ఇరాన్ నౌకాశ్రయాలకు వెళ్లే అన్ని షిప్‌లపై ఆంక్షలు
- సమీపంలోకి వస్తే ఇరాన్ నౌకలను ధ్వంసం చేస్తామన్న ట్రంప్...

హర్మ్యూజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా నావికా దిగ్బంధనాన్ని ప్రారంభిం చింది. దీని కోసం అమెరికా ఏకంగా 15 యుద్ధనౌకలను మోహరించింది. వీటితో పాటు అత్యంత శక్తిమంతమైన ఉభయ చర దాడి నౌక 'యూఎస్ఎస్ ట్రిపోలి'ని కూడా రంగంలోకి దించింది. ప్రస్తుతం ఈ నౌక అరేబియా సముద్రంలో ఎఫ్-35బి స్టెల్త్ ఫైటర్లు, ఎంవీ-22 ఆస్ప్రే విమానాలతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సోమవారం రాత్రి ఈ దిగ్బంధనం ప్రారంభమైనట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ధ్రువీక రించింది. ఈ దిగ్బంధనం ఇరాన్ నౌకాశ్రయాలకు వచ్చే, అక్కడి నుంచి వెళ్లే అన్ని నౌకలకు వర్తిస్తుంది. అయితే, ఇతర దేశాల ఓడరే వులకు వెళ్లే నౌకలపై ఎలాంటి ఆంక్షలు ఉండవని అమెరికా స్ప ష్టం చేసింది. తగిన గుర్తింపు, అనుమతి లేకుండా హర్మ్యూజ్ జల సంధిలోకి ప్రవేశించే నౌకలను అడ్డుకుంటామని తెలిపింది...

ప్రపంచంలోని ముడి చమురు, ఎల్ఎన్‌జీలో దాదాపు 20 శాతం ఈ జలసంధి నుంచే రవాణా అవుతుంది. ఈ దిగ్బంధనం ద్వారా ఇరాన్ ఆదాయానికి గండి కొట్టాలని అమెరికా భావిస్తోంది. కాగా, దిగ్బంధనం మొదలైన తర్వాత రెండు నౌకలు వెనక్కి మళ్లినట్లు షిప్-ట్రా కింగ్ డేటా ద్వారా తెలిసిందని రాయిటర్స్ నివేదించింది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమ దిగ్బంధనం వైపు వచ్చే ఇరాన్ ఫాస్ట్-ఎటాక్ నౌకలను ధ్వంసం చేస్తా మని స్పష్టం చేశారు. "ఇప్పటికే ఇరాన్‌కు చెం దిన 158 నౌకలు సముద్ర గర్భంలోకి చేరాయి. మా దిగ్బంధనం వద్దకు వస్తే మిగతావాటిని కూడా తుడిచిపెట్టేస్తాం" అని ఆయన సోషల్ మీడియా ద్వారా ఇరాన్ కు హెచ్చరికలు పంపించారు.

# నేడు ఢిల్లీకి రేవంత్

- నియోజకవర్గాల పునర్విభజనపై ఇండియా కూటమి నేతలతో చర్చించనున్న రేవంత్
- జీఎస్‌డీపీ ఆధారంగా కూడా పునర్విభజన జరగాలంటున్న రేవంత్
- ఢిల్లీ వేదికగా ఉమ్మడి కార్యాచరణ రూపొందించే అవకాశం...



**హైదరాబాద్,ఏప్రిల్,14:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లనున్నా రు. ఈపర్యటన జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా దక్షి ణాదిరాష్ట్రాల ప్రయోజనాల దృష్ట్యా అత్యంత ప్రాధా న్యత సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే పునర్వి భజన ప్రక్రియలో కేవలం జనాభాను ప్రాతిపదికగా తీసు కుంటే తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాకు 50 శాతం, జీఎస్‌డీ పీకి 50 శాతం ప్రాధాన్యతనిస్తూ సీట్ల విభజన జరగాలన్న తన డిమాండ్‌పై 'ఇండియా' కూటమి నేతలతో ఆయన చర్చించనున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో ఇతర పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించే అవకాశం ఉంది. మరోవైపు, తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, అభివృద్ధి పనులపై కేం ద్ర మంత్రులను కలిసి విన్నవించనున్నారు.



## నిప్పుల కొలిమిలా
# రాష్ట్రం..
## తెలంగాణలో మండుతున్న ఎండలు...

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత...

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్,ఏప్రిల్,14: తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది.



# సమ్మె వద్దు...
## ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం..: పొన్నం

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న పొన్నం ప్రభాకర్

1,134 కారుణ్య నియామకాలను పూర్తి చేశామని వెల్లడి - పీఆర్సీ పరిశీలనలో ఉందన్న మంత్రి...

**హైదరాబాద్,ఏప్రిల్,14:** ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తు త పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు. విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయా ణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు.



### అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న
## సీఎంను టార్గెట్ చేస్తున్నారు

నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు...
వాళ్ల వల్ల కాలేదు: జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్,14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొ ట్టిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటే షన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తు న్నారని, అది జీర్ణించుకోలేకనే బీజేపీ నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూదందాల ఆరోప ణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని... కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని అన్నారు.

# టీఎంసీకి ఓటేస్తే చూస్తూ ఊరుకోబోం..



- 'బీజేపీ రాష్ట్రాల్లో బతుకుతున్నారని గుర్తుంచుకోండి'..
- బెంగాలీ కార్మికులకు సువేందు వార్నింగ్
- వలస కార్మికులకు పశ్చిమ బెంగాల్ బీజేపీ నేత పరోక్ష హెచ్చరిక
- టీఎంసీకి ఓటేస్తే చూస్తూ ఊరుకోబోమని సంకేతాలు
- వలస కార్మికులను బెదిరిస్తున్నారంటూ సువేందుపై టీఎంసీ ఫైర్...

**నందిగ్రామ్,ఏప్రిల్,14:** పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత, బీజేపీ సీనియర్‌నాయకుడు సువేందు అధికారి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్రదుమారం రేపుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న బెంగాలీ వలస కార్మికులను ఉద్దేశించి ఆయన చేసిన హెచ్చరికలు వివాదాస్పదంగా మారాయి. ఇటీవలనందిగ్రామ్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో సువేందు అధికారి ప్రసంగిస్తూ.. 'మీరంతా గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పనిచేస్తున్నారనే విషయాన్ని మర్చిపోకండి. గుజ రాత్‌లో 30వేల మంది బెంగాల్ కార్మికులు పనిచేస్తున్నారు. అందులో 1100 మంది ఇక్కడి (నందిగ్రామ్) వారే. అలాగే, ఒడిశాలో 800 మంది, మహారాష్ట్రలో 3వేల మంది పనిచేస్తున్నారు. అక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఉండటం వల్లే మీరు ప్రశాంతంగా ఉపాధి పొందుతున్నారు. ఈ విషయం మీరు మరిచిపోవద్దు. మీరు బెదిరింపు చూపులతో 'జైబంగ్లా' అంటూ నినాదాలు చేయొచ్చు. కానీ, నేను అన్నీ రాసిపెట్టుకుంటున్నా' అని అన్నారు. బెంగాల్ ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చి తృణమూల్ కాంగ్రెస్‌కు ఓటు వేయడం సరికాదని, తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉంటూ తమకు వ్యతిరేకంగా వ్యవహరించవద్దని పరోక్షంగా హెచ్చరించారు.

# సుబ్బారావుపై కఠిన చర్యలు తీసుకోవాలి
## సజ్జనార్ ను కలిసిన మంగ్లీ..



కొన్ని రోజులుగా మంగ్లీ, అడ్వకేట్ సుబ్బారావు మధ్య వివాదం
ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఇద్దరూ కేసులు పెట్టుకున్న వైనం

**హైదరాబాద్,ఏప్రిల్,14:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను సినీ గాయని మంగ్లీ కలిశారు. అడ్వకేట్ సుబ్బారావుకు, మంగ్లీకి మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, మైక్రోఫైనాన్స్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలని కోరుతూ మంగ్లీ తాజాగా సీపీ సజ్జనార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మైక్రోఫైనాన్స్ పేరుతో తాను, తన తమ్ముడు మోసాలకు పాల్పడ్డామన్న సుబ్బారావు ఆరోపణలను ఈ సందర్భంగా మంగ్లీ ఖండించారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న సుబ్బారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే మోసపోయిన బాధితులకు న్యాయంచేసి అసలు దోషులను పట్టుకోవాలని కోరారు. గత నెల 22న సుబ్బారావు తనను కలిసి, సోషల్ మీడియాలో ఉన్న నెగెటివ్ వీడియోలను తొలగించాలంటే రూ. 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశా రని మంగ్లీ ఆరోపించారు. అందుకు తాను నిరాకరించడం తోనే ఈ వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు.



### తెలంగాణ పునర్నిర్మాణానికి
## కేసీఆర్ స్ఫూర్తిప్రదాత

కరవు ఏర్పడితే దానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం: జీవన్ రెడ్డి
తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదన్న జీవన్ రెడ్డి
ప్రస్తుత అవసరాలకు మేడిగడ్డను పునరుద్ధరించడం ఒకటే మార్గమని సూచన

**హైదరాబాద్,ఏప్రిల్,14:** తెలంగాణలో భవిష్యత్తులో కరవు పరిస్థితులు ఏర్పడితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు నివాసంలో జరిగిన భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాణహిత జలాల వినియోగానికి తుమ్మిడిహెట్టి వద్దబ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత సాగునీటి అవసరాలకు మేడిగడ్డ ప్రాజెక్టును తక్షణమే పునరుద్ధరిం చడంఒక్కటే మార్గమని సూచించారు. ఇప్పటికేమూడు వ్యవసాయ సీజన్లు గడిచిపోయాయని, జాప్యం చేస్తే రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ స్ఫూర్తి ప్రదాతఅని, మేడిగడ్డలో చిన్నసాంకేతిక లోపాన్ని అడ్డం పెట్టుకుని ఆయనను దోషిగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేడిగడ్డ పనులు పూర్తి చేయకపోతే రాబోయే కరవుకు కాంగ్రెస్ పార్టీయే జవాబుదారీ కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన:అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్,



అయిజ ఏప్రిల్ 14(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సర్కిల్ నందు నేడు వివక్ష లేని సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం చేసిన కృషి భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా పూలమాల వేసి నివాళు లు అర్పిస్తూ, తదనంతరం మున్సిపాలిటీ పరిధిలో కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్.చైర్మన్ అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాం. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు."ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు,దీ=వా౦ జిల్లా కో- ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, మౌలన్న ,అయిజ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికార సిబ్బంది,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### తీదేడు గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



చింతపల్లి ఏప్రిల్ 14 ప్రజాదర్బార్ చింతపల్లి మండలం, తీదేడు గ్రామం: దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆమె తెలిపారు. మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతపల్లి మండలం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమాన న్యాయం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అంబేద్కర్ భావించిన దృష్టితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆమె వివరించారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గొవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, సందె లక్ష్మయ్య, శివర్ల పర్వతాలు యాదవ్, అలాగే గ్రామస్తులు మర్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాసరావు, గంటెల ఆంజనేయులు, సిమర్ల రాములు, వీరమల్ల వెంకటయ్య, గంటెల చంద్రయ్య, మొరుపోజు రాజు, జక్కుల మల్లయ్య, ఇడమోని ఈదయ్య, వలమోని వెంకటయ్య, రెడ్డి వెంకటయ్య, సందె శంకర్, పంబాల చెన్నయ్య, సందె శ్రీశైలం, ఆమనూరి కుమార్, సందె అనిల్, సందె వెంకట్, మునగాల అశోక్, కొర్రెడ్డి రాములు, సందె ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...!




చండూరు ఏప్రిల్ 14( ప్రజా దర్బార్ ) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం, గుండ్రపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది..ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని భారీ గజమాలతో సత్కరించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు..అనంతరం గ్రామంలోని పేదలకు, వృద్ధులకు మరియు చిన్నారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా కురుపాటి గణేష్ మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు..కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని, సమానత్వ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ వేడుకల్లో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను,కాంగ్రెస్ నాయకులు ఎలవర్తి శ్రీను,కురుపాటి పరమేష్,ఎలవర్తి రవి, కురుపాటి రాములు, సత్తయ్య, పలువురు గ్రామ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు మరియు మహిళలు పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా జయప్రదం చేద్దాం



ప్రజాదర్బార్. కందుకూర్ ఏప్రిల్.. 14.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సిపిఎం పార్టీ కార్మిక వర్గానికి అనగారి కులాల వారికి డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ఈరోజు అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకుని సిపిఎం పార్టీ కందుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగ సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యు లు డి రామచంద్ర సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్రాజ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాశి నాలుగు లేబర్ కోళ్ల పేరుతో కార్మికుల దోపిడీ చేస్తున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారతదేశంలో అసమానతలు తొలగించడం కోసం రిజర్వేషన్లు కల్పించా రాణి కానీ ఆ రిజర్వేషన్ల ఫలితాలు అట్టడుగులో ఉన్న పేదలకు కార్మికులకు అందడం లేదని ధనికులకు కార్పొరేటర్ కి వాత్తాసు పలికే విధంగా ప్రజాధనాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని ఆయన అన్నారు ఈ విధానం మారాలని అంటరానితనం పేదరికం పోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చట్టాలను తయారు చేశారని ఆ చట్టాలు ఉన్నవాళ్ళకు చుట్టాలుగా మారాయి ఎలక్ట్రిసిటీ కార్మికులు ఈరోజు అంబేద్కర్ గారికి వినతిపత్రం అందజేశారని అందజేశారని వారి జీతభత్యాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పి లువకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారని గట్టిగా సమాధానం ఇచ్చారు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించక పోతే సిఐటియుగా సిపిఎం పార్టీగా నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని ప్రభుత్వం మెడలు వంచి కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటా మనిఅయన హెచ్చరించారు. ఐతీ. దీ= అంబేద్కర్ జయంతిని ప్రతి ఏటా 14వ తేదీన ఈ కార్యక్రమం. జరుపుకుంటాం ఈ కార్యక్రమంలో. సిపిఎం పార్టీ నాయకులు సుధాకర్ ప్రభాకర్ రాములు సిద్ధులు నరసింహ యాదయ్య జంగయ్య జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న కోల్కొంద గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మోమిన్ పేట ఏప్రిల్ 14 ప్రజా దర్బార్. మోమిన్ పేట మండల పరిధిలోని చిన్న కోల్కొంద గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ బశెట్టి విశాల సంగమేశ్వర్ స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని యువతకు పిలుపునిచ్చారు. వేడుకలలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించగా, విద్యార్థులు అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.

## రామారెడ్డి మండలంలో అంబేద్కర్ జయంతి: భగవంతుని నామస్మరణంతో ఘన వేడుకలు



కామారెడ్డి, 14 ఏప్రిల్, ( ప్రజాదర్బార్ ) : రామారెడ్డి మండలం కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాత, దలితుల ఆదర్శపురుషుడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద భగవంతుని నామస్మర ణంతో సహా ఘనంగా జరిపారు. స్థానిక ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు భగవంతుని పేరును జపిస్తూ, పూలమాలలు, కొబ్బరికాయలతో నివాళులు అర్పించి వేడుకలలో సందడి చేశారు. ఈ కార్యక్రమం మండల ప్రజల్లో ఐక్యత, సామాజిక న్యాయం భావాలను మరింత బలపరిచిందన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమైం ది. ముందుగా అంబేద్కర్ జయంతి ప్రత్యేకంగా భగవంతుని 'రామ రామ' అనే నామస్మరణతో మొదలైంది. సర్పంచ్ బండి ప్రవీణ్ , పాలకవర్గ సభ్యులు, మండల అధికారి ఎంఈఓ ఆనంద్, తహసీల్దార్ ఉమాలత, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎస్ఐ రాజశేఖర్లతో పాటు స్థానిక మేధావులు, యువత, మహిళలు సంబరంగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అధికారులు మాటల్లో అంబేద్కర్ స్ఫూర్తి అనం తరం జరిగిన సభలో మండల అధికారి ఆనంద్ మాట్లాడుతూ, డా. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి సామాజిక న్యాయాన్ని తెచ్చారు. భగవంతుని నామస్మరణంతో ఆయన ఆదర్శాల ను అనుసరిస్తూ మనం అందరూ ఐక్యంగా ఉండా లని పిలుపునిచ్చారు. సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ, రామారెడ్డి మండలంలో అంబేద్కర్ ఆదర్శాలు ప్రతి గ్రామంలో అమలవుతున్నాయి. భగవంతుని నామస్మరణంతో మొదలైన ఈ వేడుకలు మన పంచాయతీ అభివృద్ధికి మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు . దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధికి మనం కట్టుబడి ఉండాలని అన్నారు. తహసీల్దార్ ఉమాలత ప్రసంగిస్తూ, అంబేద్కర్ జయంతి సందర్భంగా మొదలైన ఈ కార్యక్రమం మనల్ని ఆధ్యాత్మికంగా, సామాజికంగా బలపరుస్తుందని అన్నారు. మహిళల అధికారా లకు అంబేద్కర్ పోరాటం మార్గదర్శకం అంటూ చెప్పారు.ఎంపీడీఓ నాగేశ్వరరావు,పంచాయతీల్లో అంబేద్కర్ ఆదర్శాలు అమలుకు మా నుంచి పూర్తి సహకారం. ఈ వేడుకలు మండల అభివృద్ధి కి కొత్త ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ,చట్టం అంబేద్కర్ రాజ్యాంగంపై ఆధారపడి ఉందన్నారు. భగవంతు ఐక్యత సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిం చాలని పేర్కొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజల ఉత్సాహం వేడుకల సందర్భంగా భక్తిగీతాలు, అంబేద్కర్ జీవిత చరిత్రపై చిన్న నాటకం, టాలీస్లు ఏర్పాటు చేశారు. స్థానిక యువత, విద్యార్థులు పాల్గొని మనసులను ఆకర్షించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి విస్తృతంగా పాల్గొన్నారు. వేడుకలు ముగించిన తర్వాత పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటో ప్రదర్శన, పుస్తక ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం రామారెడ్డి మండలంలో అంబేద్కర్ ఆదర్శాలు, భక్తి మధ్య సమన్వయాన్ని చూపిస్తూ, జిల్లా స్థాయిలో చర్చనీయాంశమైంది.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి భారత రత్న బాబా సాహెబ్ అంబేడ్కర్

**- అక్కన్నపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి - అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమంలో అక్కన్నపేట మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు**



అకేనపేట, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన డాక్టర్ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కనపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా, ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాతగా, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా దేశ గమనాన్ని మార్చిన అంబేద్కర్ గారు, విజ్ఞానానికి, పోరాటానికి నిలువెత్తు రూపం. సమాజంలోని అసమానతలను రూపుమాపి, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. అంబేద్కర్ గారి ఆశయాలను గౌరవిస్తూ, అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందిస్తూ నవ భారత నిర్మాణానికి నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్ వంటల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్ మడక రవికుమార్ చోటు తండా ఉపసర్పంచ్ అర్జున్ నాయక్ బిజెపి సీనియర్ నాయకులు మోహన్ నాయక్ జంగపల్లి శ్రీనివాస్ చందుపట్ల నాగరాజు. తీగుల చంద్రం కొండ్ల సంజీవరెడ్డి జన్నారపు కళ్యాణ్. బత్తిని జీవన్ రాజు రాజశేఖర్ రాజు తదితరులు పాల్గొని ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది

## సిరిసిల్ల 22 వ వార్డు పెద్దబోనాల లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్): సిరిసిల్ల మున్సిపాలిటీ పెద్దబోనాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద బోనాల 22 వార్డు కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ , డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం వల్లే దేశంలోని ప్రతి పౌరుడికి న్యాయం జరుగుతోందని తెలిపారు. రాజ్యాంగం లేకుంటే దేశ పరిస్థితి ఎలా ఉండేదో ఊహించలేమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో భాగంగా నూతనంగా ఎన్నికైన 22 వార్డు పెద్దబోనాల కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు ను అంబేద్కర్ జయంతి సందర్బంగా సన్మానం చేసిన అంబేద్కర్ సంఘం సభ్యులు , ఇన్స్పైర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అధ్యక్షులు పంగ శ్రవణ్, ఉపాధ్యక్షులు కొలపురి ఎల్లయ్య,కార్యదర్శి బర్ల శ్రీనివాస్, మేర్గు దేవరాజు,ఎల్లయ్య, మరుపాక దుర్గయ్య, ఇన్స్పైర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులుగ గాదపాక నాగర్జునన, ఉపాధ్యక్షులుగ పంగ మధుకర్న, కోశాధికారిగా పంగ శివ, కార్యదర్శి సోమ దిలీప్న, సహాయ కార్యదర్శి పంగ తిరుపతి, ఆర్గనైజర్లు పంగ అజయ్, లింగంపల్లి రాహుల్, నేరెళ్ల రోషన్. ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మహనీయుడికి ఘన నివాళి

### మండల వ్యాప్తంగా 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు



బెజ్జంకి,ఏప్రిల్ 14(ప్రజాదర్బార్):భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్135 వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది.మండలంలోని గ్రామాల సర్పంచ్లు,గ్రామ పాలక వర్గాల,దళిత,ప్రజా సంఘాల,రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు,చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా పలువురు నాయకులు అంబేద్కర్ ను కొనియాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం,సేవలు మరువలేనివని వారు అన్నారు.కుల వివక్ష, అంటరానితనంపై పోరాడి సమాన హక్కుల కల్పనకు కృషి చేశారని అన్నారు.మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్,ఉప సర్పంచ్ దూమాల మహేష్,వార్డు సభ్యులు,స్థానిక ఎస్సై బోయిని సౌజన్య,మాజీ ఎంపీపీ నిర్మల,మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,మండల బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,సీపీఎం మండల కార్యదర్శి తిప్పరాపు శ్రీనివాస్,సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు దీటి బాలనర్సు,బోనగిరి శ్రీనివాస్,ఎంఆర్పిఎస్ మండలాధ్యక్షులు పర్శరాములు,ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,రాష్ట్ర గౌడ సంఘ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు,దళిత,ప్రజా సంఘాల నాయకులు,రాజకీయ పార్టీల నాయకులు,పలు గ్రామాల సర్పంచ్లు,మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,మహిళలు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి



గంభీరావుపేట (ప్రజా దర్బార్) ఏప్రిల్ 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ప్రజాప్రతినిధులు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక ఆశయం అంబేద్కర్ అంటే ఒక అందరికీ ఆదర్శం ఒక అలుపెరుగన్నటువంటి సామాజిక విప్లవ చైతన్యం అందరి కోసం ఆదర్శమైన జీవితం గడిపిన ఒక గొప్ప వ్యక్తి అంబేద్కర్ తన కోసం కాదు సమాజ చైతన్యం కోసం తన జీవితం కేవలం తన కోసమే కాదు సమాజంలో అందరూ బాగుపడాలి అని ఈ సమాజంలో ప్రతి వ్యక్తి ధనం సంపదకు సంబంధం లేకుండా స్వేచ్ఛగా బతకాలని అన్ని హక్కులు సమానంగా ప్రతి ఒక్కరూ పొందాలని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేసిన ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి ఏప్రిల్14(ప్రజాదర్బార్) కల్వకుర్తి మండల పరిధి లోని పంజుగుల్ గ్రామంలో మాధగోని ఎల్లమ్మ అనే ఒంటరి మహిళ ఆర్థిక పరిస్థితి బాగలేక ఇంటి నిర్మాణం మధ్యలో ఆగిపోయింది విషయాన్ని ఉప్పల వెంకటేష్ అనుచరుడు దారమోని గణేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా పెద్ద మనసుతో స్పందించి ఉప్పల్ వెంకటేష్ ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంటును అందజేయడం జరిగింది.గ్రామ పెద్దలు ఇప్ప సాయిబాబు తన వంతుగా 5 బ్యాగుల సిమెంట్ ని ఎల్లమ్మ ఇంటికి అందించడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇప్ప సాయిబాబు,దారమోని గణేష్, నాయకులు ఖాజా, పెద్దరాజు లక్ష్మమ్మ,రోడ్డ ప్రభాకర్,రామస్వామి, బాలస్వామిగౌడ్,తుమ్మిశెట్టి రాజు,దశరథం,ముత్తయ్య ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ స్కూల్ స్థలాన్ని కాపాడండి - పూర్వ విద్యార్థి, టెలికం బోర్డు సభ్యుడు బైండ్ల కుమార్



పటాన్ చెరు, ఏప్రిల్ 14, (ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల స్థలాన్ని రక్షించాలని 1995 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలెక్టర్ ప్రావిణ్య ను కోరారు. 1995 వ బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, టెలికం బోర్డు సభ్యుడు బైండ్ల కుమార్ మాట్లాడుతూ.... దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్తులను, భవనాలను అర్ధరాత్రి వేళ దొంగచాటుగా కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేత ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మించి, తిరిగి అక్కడే స్కూలు నిర్మించాలని కలెక్టర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల స్థలాన్ని రక్షిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన వికాసమితి అధ్యక్షుడు బొడ్డుగారి విజయకుమార్, షణ్ముఖ,1995 పూర్వ విద్యార్థులు పులి విష్ణు, బొమ్మ ప్రభు, గడ్డమీది బాల కుమార్, కొమరగూడెం బాలకృష్ణ, శంభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోలీ శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్) :మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో దుబ్బ బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసు కున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరా మర్శించి తన ప్రగా ఢ సానుభూతి తెలిపారు.అనంతరం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి ఉప్పల వెంకటేష్ 3 వేలు మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ 3 వేలు మాజీ ఎంపిటిసి లు గుత్తి వెంక టయ్య 2 వేలు నాగులు నాయక్ 2 వేలు వార్డు సభ్యులు దుబ్బ రామార్జున్ 3 వేలు అందజేసారు.ఈ కార్యక్రమం లో గోకమళ్ళ రాజు వార్డు సభ్యులు రమేష్ గుత్తి జంగయ్య దుబ్బ కృష్ణయ్య రాజు నాయక్ నిరం జన్ దుబ్బ శివ గుత్తి రమేష్ మదర్ రాజ శేఖర్ రాములు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ఇల్లందకుంట, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నుండి శ్రీరాములపల్లి గ్రామం వరకు బైక్ ర్యాలీ చేపట్టి అంబేద్కర్‌కు నివాళు లు అర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ పీఠికను చదివించారు.

ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా దేశానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. సామాజిక విప్లవకారుడిగా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి హక్కులు, సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. “చదువుకో, సమీకరించుకో, పోరాడు” అనే నినాదంతో విజ్ఞానమే ఆయుధమని చాటిచెప్పిన మేధావి అని అన్నారు. దేశానికి చేసిన అసమాన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారంతో గౌరవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, ఎండీ షఫీ, చింతల ఐలయ్య, సామ కరుణాకర్, గుడికందుల పావని, కొక్కుల దేవేందర్, తుపాకుల సతీష్, మట్ట పవన్ రెడ్డి, సానవేణి శ్రీనివాస్, గురుకుంట్ల సంజీవ్, జోడు సంపత్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఇంగ్లే రమేష్, చదువు సాయి రెడ్డి, గడ్డి మహేష్, నల్లగొండ వినయ్, తిప్పరబోయిన సమ్మయ్య, మేకల మురళి, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, దేవునూరి లచ్చన్న, గారంపెల్లి శ్రీనివాస్, భోగ జయప్రకాశ్, కోడం నవీన్, కోడం భరత్, గడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# నవభారత రాజ్యాంగ నిర్మాతకు నీరాజనం


## కొత్తగూడెంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



కొత్తగూడెం , ఏప్రిల్ 14/ ప్రజా దర్బార్: “బోధించు, సమీకరించు, పోరాడు” అనే నినాదంతో అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, భారత రాజ్యాంగ శిల్పిగా వెలుగొందిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అంబరాన్నంటాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో మంగళవారం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, ఆయన యావత్ భారతదేశానికి గర్వకారణం. సమాజంలో వేళ్లూనుకున్న అసమానతలను తొలగించి, ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందించిన మహనీయుడు” అని కొనియాడారు. విద్య ద్వారానే అభ్యున్నతి సాధ్యమని నమ్మిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు జీఎం బహుమతులు అందజేశారు. మొదటి మూడు బహుమతులతో పాటు ఐదుగురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి, వారిని అభినందించారు. ఈ వేడుకలో అధికారులు మరియు వివిధ కార్మిక సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: ఎం. వెంకటేశ్వరరావు (ఎస్ ఓ టు జి ఎం ), కె. సూర్యనారాయణ రాజు (ఏరియా ఇంజినీర్), శ్యామ్ ప్రసాద్ (పీవీకే 5 మేనేజర్), కలవల చంద్రశేఖర్ (ఎస్సీ లైజన్ ఆఫీసర్), భుక్య రామదాస్ (ఎస్టీ లైజన్ ఆఫీసర్), అజ్మీరా శ్రీనివాస్ ఎస్ ఈ – ఈఆ ఎం. బి. అనంత రామయ్య (అడిషనల్ మేనేజర్ ఆ ఓ బి సి సంఘం), గట్టయ్య ఏఐటీయూసీ ఎం.డి. రజాక్ (ఐ ఎన్ టి యు సి) ఏ. ఉపేందర్ బాబు, అంతోటి నాగేశ్వరరావు (ఎస్సీ/ఎస్టీ సంక్షేమ సంఘం), సిహెచ్ నాగరాజు, బి. వెంకట స్వామి, బి. సాయి పవన్, సాకినాల సమ్మయ్య, పొనగంటి అంకూష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

## గొట్టిముక్కల సర్పంచ్ సుద్దగళ్ల సంగీతా లింగమయ్య



వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఏప్రిల్14(ప్రజాదర్బార్) మహా జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదని,ఆయన అందరి వాడు అని గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ సుద్దగళ్ల సంగీతాలింగమయ్య అన్నారు.మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహా నికి గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగీతాలింగమయ్య మాట్లాడుతూ...బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల వారి కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.దేశ విదేశాలు తిరిగి ప్రపంచంలోనే భారత దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు.నేడు బడుగు బలహీన వర్గాల ప్రజలు పదవులు,ఉద్యోగాలు పొందుతున్నారంటే కేవలం అంబేద్కర్ పుణ్యమే అని కొనియాడారు.సమాజంలో అంటరాని తనాన్ని రూపు మాపలనే లక్ష్యం పెట్టుకొని ఆయన పోరాటం సాగించారని అన్నారు.నాటి కాలంలో మహిళలకు విద్య ఎందుకు అనే భావన ఉండేదని,కానీ మహిళలు విద్యను అభ్యసిస్తేనే కుటుంబాలు బాగు పడుతాయని ఆనాడే అంబేద్కర్ తెలియజేశారన్నారు.స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మైస గోపాల్,వార్డు మెంబర్స్ దశరత్,మల్లేష్,బోవయ్య,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డి, అంబెద్కర్ యువజన సంఘం నాయకులు ఆర్.అనంతయ్య,కుమార్,ఆర్. వెంకటేష్,సురేష్, నర్సింహులు,యాదగిరి,మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, గ్రామ రైతు బంధు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ యువత,గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా ఆదర్శాలు ఎప్పటికీ మర్చిపోలేనివి

## --పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



జగిత్యాల, ఏప్రిల్ నెలలో14,(ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణములో పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను దేశానికి అందించారు. ఆయన రచించిన రాజ్యాంగం ఇప్పటికీ ప్రపంచంలో అతి ప్రగతిశీలమైనది గా ప్రశంసలు అందుకున్నది. రాజ్యాంగానికి ఎన్ని సవరణలు జరిగినా మూల సూత్రాలను మార్చబడలేదు అని వారన్నారు. అంబేద్కర్ ఉన్నత విద్యావంతుడిగా ఆయన సాధించిన విజయాలు కొలంబో యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో డాక్టరేట్లు సంపాదించి ఆయన భారతీయుల్లో అత్యధిక విద్యావంతుడుగా పేరుగాంచి విద్యార్థులు ఆయన జీవిత చరిత్ర చదివి ప్రేరణ పొందుతున్నారని ఆయన విద్యా ఆదర్శాలు ఎప్పటికీ దేశవ్యాప్తంగా అమలు అవుతాయని వారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదకవర్గ సభ్యులు ఏవిఎన్ రాజు, నాయకులుమహేష్ రాజేందర్ రెడ్డి గోవర్ధన్ ప్రసాద్ సురేందర్ మల్లారెడ్డి విజయ్ కుమార్ విజయ్ రావు శ్రీధర్ దేవేందర్ హరీష్ గంగరాజు గంగాధర్ రాజనర్సయ్య నళిన్ ఆత్మ చరన్ రావు రమేష్ అశోకరావు నరేందర్ చంద్రశేఖర్ సుఖేష్ అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు

## వెల్దండ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి




వెల్దండ: ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్ ) భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని మంగ ళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామా లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీని వాస్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాల లు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అనిల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి అంబేద్కర్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షు లు భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్య క్షుడు రామకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు హరి కిషన్ నాయక్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుట్ట రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శేఖర్ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంక టయ్య గౌడ్ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను నాయకులు అరుణ్ నాయక్ కృష్ణ పుల్ల య్య శ్రీను జోగయ్య కిష్టల్ ఏకుల శ్రీను భారత్ గౌడ్ బీజేపీ నాయకులు రామస్వామి శ్రీశైలం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన ఆశాజ్యోతి అంబేద్కర్...



మిర్యాలగూడ,ఏప్రిల్ 14(ప్రజాదర్బార్)అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సర్వ శిక్ష అభియాన్ జిల్లా ఫైనాన్స్ మేనేజర్ మాలోత్ బాలాజీ నాయక్,మండల విద్యాధికారులు దీరవత్ ధర్మానాయక్,వెంకన్న నాయక్, లక్ష్మణ్ నాయక్, లు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూల దండ చేసి నివాళులర్పించారు. పేద ప్రజల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా అన్ని వర్గాల సంక్షేమాన్ని రాజ్యాంగంలో పొందుపరిచిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బాలు నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, భాషా నాయక్, సేవియా నాయక్ ,వెంకట్రామ్ నాయక్, తావూరియా నాయక్,సీనియర్ జర్నలిస్టులు ఖాజామీదుద్దీన్, ఎండి అస్లాం, చేగొండి మురళి యాదవ్ నాగయ్య ,సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొరంగపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మోమిన్ పేట ఏప్రిల్ 14 ప్రజా దర్బార్. మోమిన్ పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం నాయకులు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని యువతకు పిలుపునిచ్చారు. వేడుకలలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించగా, విద్యార్థులు అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, దళిత సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



# కొలబురేషన్, ఎక్స్ఛేంజ్ విధానంతో విద్యార్థుల భవిష్యత్తు ఎంతో అభివృద్ధి

## -జపాన్ ఎడ్యుకేషనల్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ బృందం.

## ఐరిస్ ఫ్లోరిస్ట్ వరల్డ్ స్కూల్ ను సందర్శించిన జపాన్ బృందం



ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14: ఇబ్రహీంపట్నం మండలంలోని కోహెడ రోడ్డులో గల ఐరిస్ ఫ్లోరిస్ట్ వరల్డ్ స్కూల్ ను జపాన్ ఎడ్యుకేషనల్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ జపాన్ బృందం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ అడ్వైజర్ అకిరా కురియామ, జెఇసిఐ ఫౌండేషన్ అధ్యక్షులు సీఈవో కెప్టెన్ రాజ్ అధికారి, జెఇసిఐ ప్లేస్ మెంట్ డైరెక్టర్ ఆదిత్య చెప్పారియా, జెఇసిఐ జపాన్ రిప్రజెంటివ్ అడ్వైజర్ హిరోకి ఆదాచి, నార్తన్ రీజియన్ ఐటీ డెవలప్మెంట్ కోలబురేషన్ ఆర్గనైజషన్ చైర్మన్ సుయొషి తుకస, జపాన్ కరాటే అసోసియేషన్ వైస్ చైర్మన్ కాజునారి మసుమోటో సందర్శించారు. వీరికి చైర్ పర్సన్ చైర్మన్ శిరీష్ తొర్లపాటి, డైరెక్టర్లు శ్రీనివాసలు పోల, హనీష్,నవ్య పోల అకాడమిక్ కోఆర్డినేటర్ అనుపమ పుష్పగుచ్చాలు అందించి,విద్యార్థుల డ్రిల్ తో ఘన స్వాగతం పలికారు. జెఇసిఐ జపాన్ బృందం పాఠశాలలో ప్రతి తరగతి గదులను,విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే విద్యా బోధన పద్ధతులను, జీవ, రసాయన, భౌతిక శాస్త్ర ల్యాబ్లను, లైబ్రరీ, డాన్స్ హాల్, మ్యూజిక్ ఆడిటోరియం, ప్లే గ్రౌండ్ వాటిని సందర్శించారు. అనంతరం విద్యార్థులతో పలు విషయాలపై ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జపాన్ బృంద అధినేతలు సమాధానలు చెప్పారు. అనంతరం జపాన్ బృందం అధినేతలు మీడియాతో మాట్లాడుతూ.... విద్యావ్యవస్థలో ఇరుదేశాలు సమన్వయంతో పనిచేయడంతో విద్యార్థుల మానసిక స్థితి, అలవాట్లు, ఏకాగ్రత తత్వం మరింత మెరుగుపడి మరింత విద్యలోనూ అద్భుతంగా రానిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జపాన్ ఎడ్యుకేషన్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ తో కోలాబరేట్ అవడంతో విద్యావ్యవస్థ విద్యార్థుల్లో కొన్ని మార్పులు జరిగి అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. మొట్టమొదట విద్యార్థులు స్వీయ స్వచ్ఛత పాటిస్తూ, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండి చదువులో రాణిస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని



ముందుకెళ్లాలన్నారు. ఈ కొలబురేషన్, ఎక్స్ఛేంజ్ విధానంతో విద్యార్థుల భవిష్యత్తు ఎంతో అభివృద్ధి చెందుతుందనే ఆశ భావం వ్యక్తం చేశారు. అటు జపాన్ ఇటు ఇండియా రెండు అభివృద్ధి చెందుతున్న దేశాలని ఇలాంటి స్నేహబంధంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరుతాయన్నారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ...... జపాన్ బృందంతో తమ పాఠశాల సంయుక్తంగా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని దీంతో విద్యార్థులు మంచి మేధాశక్తి భవిష్యత్తులో అద్భుతమైన విజయాలు సాధిస్తారని నమ్మకం ఉందని తెలిపారు. తమ పాఠశాలలో విద్యలోనే కాకుండా ఇతర కార్యకలాపాల్లో సైతం మంచి శిక్షణ ఇస్తున్నామని, మానసిక వికాసం, సంగీతం నృత్యం క్రీడలు అదేవిధంగా సమాజంలో ఎలా ఉండాలో, భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే మెలకువలను సైతం నేర్పుతామని, విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలో బోధనలు జరుగుతాయన్నారు. తమ ఐరిస్ ఫ్లోరిస్ట్ వరల్డ్ స్కూల్ కు ఇంత మంచి అవకాశం రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా బిసి గర్జన

## రామచంద్ర యాదవ్ దీక్షకు బిసి పవర్ సంఘీభావం

నర్సంపేట(ప్రజాదర్బార్ ప్రతినిధి)14ఏప్రిల్ : పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిసి పవర్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్, బిసి హక్కుల సాధన కోసం ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బోడే రామచంద్ర యాదవ్ కు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజున ఆంధ్రప్రదేశ్ లో మొదలైన ఈ దీక్ష నాలుగో రోజుకు చేరినా ప్రభుత్వం స్పందించకపోవడం బిసిల పట్ల నిర్లక్ష్యమేనని, ఓట్లేసి గెలిపించిన బడుగు బలహీన వర్గాల ఆవేదనను కూటమి సర్కార్ గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధంగా తెలుగుదేశం పార్టీ వ్యవహరించడం సరికాదని, జనసేనాని పవన్ కళ్యాణ్ సైతం బిసిల ఐదు ప్రధాన డిమాండ్లపై తక్షణమే చొరవ



చూపాలని విన్నవించారు. ఈ పోరాటం ఒక్క వ్యక్తి కోసం కాదని, మూడు కోట్ల బిసిల భవిష్యత్తు, హక్కుల రక్షణ కోసమని గుర్తు చేస్తూ బిసి సమాజమంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాలలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్14,(ప్రజాధర్బార్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జగిత్యాలలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ,సివిల్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రజల్లో అగ్నిప్రమాదాలపై చైతన్యం కల్పించేందుకు వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా2026 ఏప్రిల్ 14 మంగళవారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ నివాసంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల అవగాహన చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, ఇతర నాయకులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్14 డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కాశిబుగ్గలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో డా. అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలోని “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో ఎమ్మెల్సీ, కలెక్టర్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఎన్ఆర్ఐ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.




అంబేద్కర్ గారి ఆలోచనలు, రాజ్యాంగ పరిరక్షణకు చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు వై.వి. గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లెల్ల గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లెల్ల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం వల్లే దేశంలోని ప్రతి పౌరుడికి న్యాయం జరుగుతోందని తెలిపారు. రాజ్యాంగం లేకుంటే దేశ పరిస్థితి ఎలా ఉండేదో ఊహించలేమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, దుబ్బాక రమేష్ తదితర ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పంకెన గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో నిర్వహణ

### గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయింపు

(పలిమెల ఏప్రిల్ 14 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు గ్రామస్తులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు మర్చిపోలేనివని అన్నారు. ఈ సందర్భంగా మహనీయుల జీవిత చరిత్ర తెలిపే పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఆయన రాసిన రాజ్యాంగం వాళ్ళ అందరికి హక్కులు వచ్చాయని, నేడు మనం వేసే ఓటు అంబేద్కర్ కృషి వల్లనే వచ్చిందని, అంతటి మహా వ్యక్తిని అందరు గౌరవించి అతను రాసిన రాజ్యాంగా బద్ధంగా నడుచుకోవాలని అన్నారు. గామ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో పంకెన గ్రామంలోని స్కూల్ దగ్గర అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగింది. ఈ స్థలం కేటాయింపుకు సహకరించిన గ్రామ పాలక వర్గానికి, గూడెం పెద్దలకు, గ్రామస్తులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు రాజకీయాలకి అతీతంగా హాజరైనందుకు విగ్రహ కమిటీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ పాగె వైకుంఠం తో పాటు పలిమెల ఎస్సై రమేష్, పంకెన గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పిన్నింటి మధుసుదన్ , మాజీ సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మోతె కిష్టయ్య, బీజేపీ మండల నాయకులు పానెం బాలరాజు, మున్నూరు కాపు నాయకులు కమ్మల రంజిత్,కేవీపీస్ జిల్లా నాయకులు పాగె పొట్టయ్య, పాగె సంతోష్, ఎమ్మార్పీస్ నాయకులు అంబాల పురుషోత్తం, ఎం.ఎన్.ఎస్ నాయకులు పాగె రాజయ్య,మైనారిటీ నాయకులు సమీన్, అంగన్వాడీ టీచర్ పాగె నిర్మల, దివ్యాంగుల మండల నాయకులు పాగె విక్రమ్, మండల బిఆర్ఎస్ ఎస్సై సెల్ అధ్యక్షులు పాగె సడవలి,గ్రామ ఆర్.ఎం.పి వైద్యులు మొగిలి, ఫీల్డ్ అసిస్టెంట్ కోడి శ్రీరాములు,హమాలి సంఘము నాయకులు పాగె రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు సమ్మయ్య,మాల మహానాడు జిల్లా నాయకులు ఎర్ని సుధాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు దుర్గం అశోక్,అదేవిదంగా మోతె సమ్మయ్య, మేకల దుర్గయ్య, ఎర్ని తిరుపతి, తడకల మహేష్,పాగె రమేష్, ముకీద్,పాగె రాజేష్, గ్రామ పారిశుధ్య సిబ్బంది, యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు..

చందానగర్ ఏప్రిల్ 14 ప్రజాదర్బార్ : డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్... రాజీవ్ గృహకల్పలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మహనీయులు అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్థానికవాసులుకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవీణ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రొఫెసర్ పశునూరి రవీందర్, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గఫుర్, సాయన్న, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు రవీందర్ రాథోడ్, హరి,



నీలకంఠ రెడ్డి, వెంకటేష్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీకాంత్ దేవులపల్లి, రవీందర్, మహేందర్, సుధాకర్, సారయ్య గౌడ్, సాయిరామ్, కుమార్, బాలు, శ్రీకాంత్, నాగరాజు, శీను, సత్తర్, పట్లోళ్ల నర్సింహా, జానీ, షకీల్, కుమార్, విజయ్, రాజు, మహేందర్ సింగ్, రమణ, నాగి రెడ్డి, సత్యనారాయణ, జనార్దన్, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, కుమారి, సుజాత, సౌజన్య, రోజా రాణి, జయ, సబియా, జయమ్మ, గౌసియా, ఫాతిమ, సరిత, రాజమణి, సత్యమ్మ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్:జిల్లా కలెక్టర్



నిర్మల్, ఏప్రిల్ 14(ప్రజాదర్బార్, ప్రతినిధి) భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కో ఆప్షన్ ఎండి యాసీన్

మద్దూర్, మున్సిపాలిటీ ఏప్రిల్ 14 ప్రజా దర్బార్ మద్దూరు, పాత బస్టాండ్ చౌరస్తాలో మంగళవారం కో ఆప్షన్ సభ్యుడు ఎండి యాసీన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, కో ఆప్షన్ సభ్యుడు ఎండి యాసీన్ మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల పెన్నిది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శాన్నియమని అన్నా ఉమ్మడి మద్దూరు మండలంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు యువజన సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్ వైస్ చైర్మన్ ఓదురోల్ల భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డి కౌన్సిలర్ లో, గడ్డమీది గోవిందు, ఎండి మహిమూద్, కే సంజీవులు, కోఆప్షన్ సభ్యులు, ఎండి యాసిన్,



హబీబా బేగం, కె విజయలక్ష్మి, యాదవ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన అందెల శ్రీరాములు



ప్రజాదర్బార్, బాలాపూర్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ పరిధిలోని బడంగ్పేట్ డివిజన్లోని బడంపేట్ గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాంగ పరిరక్షణకు మార్గదర్శకుడు అయ్యారని అంటరానితనాన్ని నిర్మూలించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రతి భారతీయుడు జీవితంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతిబింబించాలని ఆయన కోరారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అదేవిధంగా ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్ గారి సిద్ధాంతాల ఆధారంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని సామాజిక న్యాయం సర్వసమానత్వం సాధనలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో బడంగ్పేట్ బిజెపి అధ్యక్షులు రాల్లగూడెం రామకృష్ణారెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌరా రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, చిత్రం శ్రీనివాస్, జగన్, సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రాజు, మహేందర్ పాల్గొన్నారు.

# జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ ఘనంగా జయంతి ఉత్సవాలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్ ) రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ, వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి, చట్టాలు ఏ విధంగా ఉండాలి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల నెలకొల్పి బడుగు బలహీన వర్గాలు, అన్ని కులాల పిల్లలు అందరూ ఒకే దగ్గర ఉండి చదువుకునేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి విద్యను అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మిన సిద్ధాంతం అంబేద్కర్ జని అదే సిద్ధాంతాన్ని నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పలువు కుల సంఘ నాయకులు, వక్తలు మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి , కోళ్ల శివ, వార్డెన్ చెన్నయ్య, జెట్టి ధర్మరాజు, గుట్ట విజయ్, ఎగిరిపల్లి కాశన్న, అంతటికాశన్న, కొత్తపల్లి శివప్రసాద్, ప్రభాకర్, జానయ్య, కొత్త శ్రీనివాసులు, రమేష్ బహదూర్, జెట్టి వెంకటేష్, డా. రమేష్ చంద్ర,గుంపల్లి అశోక్, జయశంకర్, చంటి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జ్ఞాపకాలు మరువలేనివి



మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మరిపెడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరై మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలే నేటి ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించాయని వారి జ్ఞాపకాలు మరువలేనివని తెలిపారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోతు సురేష్,గంట్ల గౌతమ్ రెడ్డి, గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి, గుగులోత్ నీలా లచ్చిరామ్, కాంతమ్మ కరణ్ సింగ్, తిరుపతి, జియో రవేష్, పానుగోతు రాములు, బేబీ రాణి, పార్వతి యుగంధర్,కాం గ్రెస్ పార్టీ నాయకులు పానుబోతు రాంలాల్, గంధసిరి అంబరీష అలువాల ఉపేందర్ ప్రజాపతి షేక్ తాజుద్దీన్,షేక్ అజీజ్,మహమ్మద్ అప్సర్ బాషిపంగు రవికాంత్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ, ఇద్దయ్య,మాజీ కౌన్సిలర్ పరశురామ్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు రంజిత్, గంట్ల రంగారెడ్డి,గుండగాని బాబురావు, మున్సిపల్ కమిషనర్ విజయానంద్ మరిపెడ ఆదనపు ఎస్సై కోటేశ్వరరావు

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి




బెజ్జంకి,ఏప్రిల్ 14(ప్రజాదర్బార్):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మండల బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ ఆయన అన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజ స్థాపనకు అందరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్,మండల నాయకులు కొత్తపేట రామచంద్రం,దొమ్మాటి రాములు,సంగ రవి,బండి పెల్లి సునీత గౌడ్,వడ్లూరి సాయిలు,వడ్లూరి శ్రీనివాస్,లంకెల కిషన్ రెడ్డి,లింగాల లావణ్య,బుర్ర కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు, మండలాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయంలో , మరియు పట్టణ పలు గ్రామాల్లో, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయం, ఎమ్మార్వో ,ఎంపీడీవో , మరియు గరిడేపల్లి, పాలకీడు, ఎమ్మార్వో, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, మరియు అంబేద్కర్ యువజన సంఘాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలు గ్రామాలలో సర్పంచులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల పురపాలక సంఘం నందు అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్లు ఎర్రవ లక్ష్మి ,దొండపాటి అప్పిరెడ్డి , తాళ్ల లావణ్య, ఇశీజమూరి శ్రీకాంత్, ఇశీజమూరి వెంకటమ్మ, మహమ్మద్ అబ్దుల్ కలీం, బొలిశెట్టి లక్ష్మయ్య, ఆరూరి విజయలక్ష్మి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , మాజీ చైర్మన్ జయబాబు, ప్రజాప్రతినిధులు, నేరేడుచర్ల ఎమ్మార్వో సైదులు ఎస్సై రవీంద్ర నాయక్, ఎంపీడీవో సురేంద్రబాబు గరిడేపల్లి ఎమ్మార్వో స్రవంతి ఎస్సై నరేష్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మరియు.సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా ) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి మరియు జార్జిరెడ్డి, వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా చేయడం జరిగింది. అంబేద్కర్ మరియు జార్జి రెడ్డి ఆశయ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఎల్లవేళలా ప్రజల సమస్యలను తీరుస్తూ వాటి గురించి ప్రజల్లో చైతన్యం పొందిస్తూ ఎటువంటి కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని జిల్లా నాయకులు వాస పల్లయ్య ఆధ్వర్యంలో వారిద్దరికీ పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, హుజూర్నగర్ డివిజన్ కమిటీ సభ్యులు షేక్ రజాక్ పివైఎల్ జిల్లా కార్యదర్శి వాస కరుణాకర్, పి ఓ డబ్ల్యు జిల్లా సభ్యులు చందనబోయిన లక్ష్మి, పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకులు సయ్యద్ రేష్మ, బైరం నాగమణి, శ్యామల, మల్లేశ్వరి, నరసమ్మ, మరియమ్మ ,,విజయ్, నాగమణి,పుల్లమ్మ, జాన్వి, మాలాంబి, చెన్నమ్మ, జానీ బేగం, లక్ష్మయ్య ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ ఆలోచన విధానాలు అందరూ ఆచరించాలి

## -మంగపేట ఎస్సై టి.వి ఆర్ సూరి



మంగపేట. ఏప్రిల్ 14 ( ప్రజాదర్బార్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను అన్ని వర్గాల ప్రజలు ఆచరించాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందిందని మంగపేట ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. మంగళవారం బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీ లతో పాటు మంగపేట మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో గల అంబేద్కర్ విగ్రహాలతో పాటు చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక సమావేశాలను ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో మంగపేట మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి అధికారులు సంఘ సభ్యులు వివిధ ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై సూరి హాజరై నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాల ప్రకారంగా పనిచేయాలని, సమావేశాలకు, విగ్రహాలకు దండలు పూల మాలలు వేయడమే కాక ఆయన ఆదేశాలను తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షుడు ఎంపెల్లి వీరస్వామి అధ్యక్షత వహించగా మంగపేట సెకండ్ ఎస్ఐ శ్రీకాంత్, భద్రాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పూజారి సురేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానాయ్య, మల్లూరు దేవస్థానం మాజీ చైర్మన్ యర్రం సురేష్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి నరసింగం గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, సిపిఎం ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి, సిపిఎం ములుగు డివిజన్ కమిటీ సభ్యుడు ఎన్ఎస్ ప్రసాద్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పగిడి పల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, డివిజన్ నాయకులు బసారికని హరికృష్ణ, సీనియర్ నాయకులు గంగెర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి, ఏం పెల్లి సమ్మయ్య, మై మైపలాలయ, జిల్లా నియోజకవర్గ మండల గ్రామ స్థాయి నాయకులు కార్మిక సంఘాల నాయకులు, బిజెపి, కాంగ్రెస్, వివిధ కుల సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో

# సమానత్వ సమాజ నిర్మాణం: జిల్లా కలెక్టర్



ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి,డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి,ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డా.బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య,సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్,ఆర్డీఓ గోపీరాం,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్,ఇతర అధికారులు,షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు, సభ్యులు,ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది,తదితరులు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించి,నివాళులు అర్పించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆమనగల్ మండల్ లో ఘనంగా. గ్రామపంచాయతీలో



ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా దర్బార్ ఆమనగల్ మండల్ లో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు దళిత నాయకులు రాజ్యాంగ నిర్మాత అంటరానితనాన్ని నిర్మూలన నవభారత నిర్మాత పుట్టినరోజు 1891 ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్ మావో గ్రామంలో జన్మించాడు చిన్ననాటి నుండి కుల వివక్షత అవమానాలు ఉన్న వర్గాల ద్వారా అవమానం పొందినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి అనేక ఇబ్బందులు ఏర్పడి కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంటరానితనం ఇబ్బందులు ఏర్పడినట్లు ఆనాటి కాలంలోనే అంబేద్కర్ రాజ్యాంగం నిర్మాత దేశంలో ఎన్ని అవమానులకు ఒడిదడి ఒక న్యాయ శాఖ మంత్రిగా మొట్టమొచ్చి దళిత నాయకులు అని వక్తలు కొనియాడారు ఆమనగల్ మండలంలో చింతల పెల్లి మంగళపల్లి ఆకుతోట పోలేపల్లి సింగంపల్లి గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన జయంతి ఉత్సవాలు గ్రామ సర్పంచి గ్రామ సెక్రెటరీ నిర్వహించారు అనంతరం ఆకుతోట పెల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం విజయ చందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ నాయకులు సర్పంచ్ నరేందర్ రెడ్డి నేలపట్ల గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎక్స్ ఎం పి టి సి నిట్టు నారాయణ మాజీ పంచాయతీ సభ్యులు గోవిందు కొండయ్య కమిటీ సభ్యులు విజయ చందర్ కంబాలపల్లి బాలు ఎక్స్ ఎం పి టి సి రాములు అంబేద్కర్ సలహాదారులు గురిగల్ల బుచ్చయ్య అంబేద్కర్ నిర్వాకులు కంబాలపల్లి బాలు కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో సేవ కార్యక్రమాలు నిర్వహించినటువంటి గ్రామ నాయకులను అంబేద్కర్ సంఘం ఘనంగా సన్మానించడం జరిగినది కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు పాలకమండలి వనం విజయ్ మారుపాకుల నరసింహ పంచాయతీ సెక్రెటరీ వినోద్ కుమార్ కార్యక్రమం ఘనంగా సన్మానించి అంబేద్కర్ ఆశయాలను కులమత బేధాలు లేకుండా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామ సర్పంచుకు కార్యక్రమంలో విన్నవించడం జరిగినది కార్యక్రమం విజయంతమైనది

# గొప్ప మానవతా వాది డా .బిఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు

## --ప్రతీ ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అయన ఆశయ సాధనకు కృషి చేయాలి -అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ రిజర్వేషన్లను తీసుకువచ్చారు -రాజ్యాంగంపై,రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను సంఘటితంగా పోరాడాలి --ఇంటిగ్రేటెడ్ రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ కు అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేస్తా -- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14 ( ప్రజాదర్బార్ ) : రాజ్యాంగాన్ని మార్చేయాలని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని కేంద్రం చేస్తున్న కుట్రలపై దళిత సమాజం సంఘటితంగా పోరాడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా శివునిపల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి మరియు బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ వాదులకు అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మానవతా వాది,సంస్కరణవాది అని కొనియాడారు. దళితులకు దైవ సామానులైన అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ అయన అయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతి గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహానుభావుడని తెలిపారు. అనేక శతబ్దాలుగా అణచివేతకు,అవమానాలకు గురవుతున్న దళిత సమాజాన్ని మేలుకొల్పి ,సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగంలో హక్కులను, రిజర్వేషన్లను కల్పించారాని అన్నారు. నేడు నా లాంటి ఎంతో మంది సామజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా, విద్యా పరంగా ఉన్నత స్థాయికి చేరుకున్నారంటే అది అంబేద్కర్ పెట్టిన బిక్షేనని వెల్లడించారు. దేశంలో అసమానతలు,వివక్షలు, అవమానాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. అయితే కొందరు రాజ్యాంగానికి తూట్లు పొడవాలని,దళితుల రిజర్వేషన్లను కాలరాసే ప్రయత్నం చెస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కుల విద్వేషాలను,మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. దళితులపైన దాడి చేస్తోందని ఇది ప్రజాస్వామ్యనికి మంచిది కాదని అన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు వర్తించవని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. నా దృష్టిలో ఈ తీర్పు సరైంది కాదని సుప్రీం కోర్టు ఈ తీర్పు పై పునః సమీక్షించుకోవాలని కోరారు. పుట్టుకతోనే కులం వస్తుందని కానీ మతం మధ్యలో వస్తుందని అన్నారు. దేశంలో కుల వ్యవస్థ ఉన్నన్ని రోజులు,అంటరానితనం, అసమానతలు,అవమానాలు ఉన్నన్ని రోజులు రిజర్వేషన్లు కొనసాగాలని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై,దళితుల రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమని తెలిపారు. పోరాడాలంటే అవగహన,చైతన్యం,చదువు అవసరమని దళితుందరూ చదువును ఆయుధంగా చేసుకొని ఐక్యంగా మన హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రెటెడ్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేసి నివాళులు అర్పిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న,మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, తహసీల్దార్,ఎంపిడివో, దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే మనకు మార్గదర్శకం: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజాదర్బార్, బాలాపూర్, ఏప్రిల్ 14: మహనీయుల ఆశయాలు మన కుమార్గదర్శకం అని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతకాలం మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే మన జన్మ సార్థకం అవుతుందని అలాగే ఏప్రిల్ మాసం వచ్చిందంటే మహనీయుల జ్ఞాపకాలు మన మనసులో కొనియాడుతారని ఒకే నెలలో జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజులు కావడం మహనీయుల మాసంగా ఈ నెలను గుర్తుకు చేసుకుంటూ వారి ఆశయా సాధనలో ముందుకు పోవాలని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రెండు సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో లేకుండా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ విగ్రహాన్ని ప్రజల దర్శనార్థం అందుబాటులోకి తీసుకురావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు





పరకాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 14: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆదేశాల మేరకు పరకాల ఫైర్ స్టేషన్ పరిధిలో మంగళవారం నుండి అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే ఈ వారోత్సవాల ద్వారా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వి.భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1944 ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది "అగ్ని నివారణలో శిక్షణ – సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. వారోత్సవాల ప్రణాళిక:వారమంతా వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. ఏప్రిల్ 15 తారీఖున బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మాల్స్‌లో అగ్నిప్రమాద నివారణపై ప్రదర్శనలు. ఏప్రిల్ 16వ తారీఖున అపార్ట్‌మెంట్లలో ఎల్పిజీ భద్రత,విద్యుత్ జాగ్రత్తలపై అవగాహన. ఏప్రిల్ 17వ తారీఖున ఆసుపత్రులలో సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ డ్రిల్స్ నిర్వహణ. ఏప్రిల్ 18వ తారీఖున పెట్రోల్ బంకులు,గ్యాస్ గోదాములలో తనిఖీలు మరియు అవగాహన. ఏప్రిల్ 19వ తారీఖున వ్యాపార సముదాయాల్లో యజమానులకు శిక్షణ. ఏప్రిల్ 20వ తారీఖున ముగింపు కార్యక్రమం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 లేదా 8712699306 నంబర్లకు సమాచారం అందించాలని బ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# చింతపల్లి ఎక్స్ రోడ్స్‌లో రోడ్డు భద్రతపై అవగాహన -- ప్రతిజ్ఞ కార్యక్రమం



చింతపల్లి ఏప్రిల్ 14 ప్రజాదర్బార్ చింతపల్లి: పై అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్ -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా రెండవ రోజు చింతపల్లి ఎక్స్ రోడ్స్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నెనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సిఐ నాంపల్లి రాజు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి కూడా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారందరికీ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినట్లు ఎస్ఐ చింతపల్లి ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# పరకాల కాంగ్రెస్‌లో 'అధ్యక్ష' పోరు.. పీఠం దక్కేది ఎవరికి?




పరకాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 14: పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత మార్పుల సెగ మొదలైంది. మండల,పట్టణ కమిటీల పునర్వ్యవస్థీకరణపై టీపీసీసీ కసరత్తు ముమ్మరం చేయడంతో, అధ్యక్ష పదవుల కోసం స్థానిక నేతల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. గతంలో మండల, పట్టణ అధ్యక్షుల మధ్య సమన్వయ లోపం, ప్రోటోకాల్ వివాదాలు పార్టీకి ఇబ్బందిగా మారిన నేపథ్యంలో,ఈసారి ఎంపికపై అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీని పరుగులు పెట్టించే యువతకు,పార్టీ పట్ల ఏళ్ల తరబడి విధేయతతో ఉన్న నాయకులకు ఈసారి పెద్దపీట వేయాలని అధిష్టానం భావిస్తోంది. పాత తప్పులు పునరావృతం కాకుండా, అందరినీ కలుపుకుపోయే వారికే అవకాశం ఇవ్వాలని యోచిస్తోంది. ముఖ్యంగా గత పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. పట్టణ అధ్యక్ష పదవి కోసం గట్టి పోటీ నెలకొంది. సామాజిక సమీకరణాల దృష్ట్యా,ఎస్సీ వర్గం నుండి మంద నాగరాజు, ఓంటేరు శ్రవణ్ కుమార్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీసీ వర్గం నుండి పోరండ్ల వేణు పేరు రేసులో ఉంది. మండల అధ్యక్ష పదవికి కొడేపాక చందు పేరు బలంగా వినిపిస్తోంది. బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూనే, నిబద్ధత గల నాయకులను ఎంపిక చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ నియామకాల్లో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిర్ణయం అత్యంత కీలకం కానుంది. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకునే సమర్థులకే ఆయన మద్దతు ఉంటుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. పార్టీ కోసం రక్తం చిందించిన పాత కార్యకర్తలకు గుర్తింపు దక్కుతుందా లేక వలస నాయకులకు పట్టం కడతారా అన్నది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# దళిత సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



చండూరు ఏప్రిల్ 14( ప్రజా దర్బార్ ) భారత రాజ్యాంగ నిర్మాత, బడుగ బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం చండూరు మెయిన్ సెంటర్ లో దళిత, మాదిగ సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి చిన్నతనంలో బడికిదూరంగా ఉంటూ అంటరానితనంతో పాటుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడని, అయినా మొక్కవోని ధైర్యంతో దేశంలో కాకుండా విదేశాలకు వెళ్ళి బారిస్టర్ తో పాటు ఎన్నో ఉన్నత చదువులు అభ్యసించి పట్టాలందుకున్నారని, స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయశాఖామంత్రిగా సేవలందించారని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగం నిర్మాతగా దేశానికి దిక్సూచిగా సబ్బండ వర్ణాలకు సమసమానత్వం, సామాజిక న్యాయం, సమాన హక్కులు కల్పించి బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అంటూ జై భీం నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిస్వార్థంగా నిరుపేదల సేవలో తరించాలని ఆకాంక్షించారు. భావితరాల విజ్ఞానం కోసం విద్యను ప్రోత్సహించాలని, ప్రతి కుటుంబంలోని పిల్లలని ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఖ్యవేదిక కో ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి, నాయకులు ఇరిగి వెంకటేశం, కురుపాటి గణేష్, ఇరిగి ఆంజనేయులు, నల్లగంటి రమేష్, ఆకారపు యేసు, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, కురుపాటి శంకర్, పోలె సురేష్, ఇరిగి లక్ష్మయ్య, ఇరిగి రామకృష్ణ, కాశమల్ల అనిల్, బుషిపాక శంకర్, తిప్పర్తి అశోక్, బుషిపాక విజయ్, కురుపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి తహసీల్దార్ రాగ్య నాయక్





అడవిదేవులపల్లి ఏప్రిల్ 14 ప్రజా దర్బార్:
అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి తహసీల్దార్ రాగ్య నాయక్ అన్నారు. ?మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక యువత ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రాగ్య నాయక్,ఎస్ఐ శేఖర్, ఎంపీడీఓ ఎండి మోసిన్ బిన్ మహమ్మద్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాగ్య నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని,ప్రతి ఒక్కరు చదువుకుని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని
ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ?ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, సామాజిక న్యాయం వెల్లివిరియడానికి అంబేద్కర్ ఆలోచనా విధానమే మార్గదర్శకమని తెలిపారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా,రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా మలచుకుని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు.
ఎంపీడీవో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని,ఆయన యావత్ భారతీయులకు గర్వకారణమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ఆయన అందించిన మార్గదర్శకాలు ఎంతో విలువైనవని అన్నారు. పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమతుల్యత గ్రామ స్థాయి నుండే ప్రారంభం కావాలని,పంచాయతీ పరిధిలో ప్రతి పౌరుడికి సమాన గౌరవం,హక్కులు దక్కేలా చూడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం ఎస్సీ కాలనీ యువత అధికారులను గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఐ సాయిరాం, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్,నాగేశ్వరరావు,కంప్యూటర్ ఆపరేటర్లుఉమామహేశ్వరరావు, నాగరాజు,స్థానిక యువజన సంఘాల ప్రతినిధులు,కాలనీ పెద్దలు ప్రజలు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# 98 లక్షల వ్యయంతో బీటీ రోడ్డును పనులను ప్రారంభం



మునిపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్ ) రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండలంలోని మునిపల్లి చౌరస్తా నుండి ఖమ్మం పల్లి గ్రామం వరకు ఖమ్మం పల్లి సర్పంచ్ ప్రభు దాస్, సీనియర్ నాయకుడు సంగమేశ్వర్,నాయకుల తో కలిసి 98లక్షల వ్యయం తో బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామలు అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ సహకారం తో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఖమ్మం పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు, గుడ్డు పటేల్ వార్డు మెంబర్ ఫిరోజ్ ఖాన్, పంచాయతీరాజ్ ఏఈ మౌనిష్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలి

- మహనీయుల ఆలోచన విధానంతో ముందుకు వెళ్తున్నాము- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్- ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే-8 మందికి కులాంతర వివాహాల ప్రోత్సాహక బాండ్లు అందజేత





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -14, ప్రజాదర్బార్ ప్రతినిధి : అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో లిఅరైవ్ అలైవ్‌లి లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్యశీ వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచన కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని, గురుకులాల డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందజేయాలని ఒకే రకమైన మెనూ తీసుకొచ్చారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ తన వద్ద పెట్టుకొని విద్య విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గనికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు వచ్చి వారి సమస్యలు తమ, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ పేర్కొన్నారు. సొంతింటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామని తెలిపారు. నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. సుమారు రూ. 1000 కోట్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తున్నామని చెప్పారు. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సభలో మాట్లాడిన వారి మాటలు పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణం చేసుకుందామని చెప్పారు. వేములవాడలో 26 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా ను ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. గత నెలలో ఐడీఓసీ లో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించామని, అన్ని శాఖల జిల్లా అధికారులు జయంతి వేడుకలకు హాజరయ్యారని తెలిపారు. అంబేద్కర్ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. ఆయన అందరి వారు అని తెలిపారు. రోగాలు, యుద్ధాలు ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు నమోదు కావడం లేదని, దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే వీటిని దూరం చేయవచ్చని తెలిపారు. ఎస్సీ, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ, హాస్టళ్ల పర్యవేక్షణకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని వివరించారు. ఎస్సీ హాస్టల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఇటీవల నిర్వహించామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. జయంతి వేడుకల సందర్భంగా పలువురు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అందరికీ పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. బీ ఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లిఅరైవ్ అలైవ్‌లి లో భాగంగా జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వాకథన్ కార్యక్రమం.. డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఈ వారంలో పోలీస్ శాఖ తరఫున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అంబేద్కర్ సేవలు మరువలేనివి



పినపాక, ఏప్రిల్ 14, ప్రజాదర్బార్: దేశంలో అంబేద్కర్ సేవలు మరువలేనివి పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం మంగళవారం అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. విద్యతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం, సమాజంలో సమానత్వం కోసం పోరాడడం నేర్చుకోవాలన్నారు. మహిళలకు సమాన హక్కులు, ఆస్తి హక్కుల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సర్పంచులు తోలం స్వప్న, అలివేలు మధ్యల సమ్మయ్య, మట్ట బాబురావు, ఉప సర్పంచులు ధనలక్ష్మి, నిట్ట శిరీష, సందీప్ రెడ్డి, బోడ తిరుపతి, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, స్వతంత్ర రెడ్డి, నాగయ్య, తులసమ్మ, నరసింహారావు, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబాది కలాం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మోమిన్ పేట ఏప్రిల్ 14 ప్రజా దర్బార్. మోమిన్ పేట మండల పరిధిలోని అమ్రాది కలాన్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని యువతకు పిలుపునిచ్చారు. వేడుకలలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించగా, విద్యార్థులు అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దళిత సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## ఇంటర్ జిల్లా టాపర్ విద్యార్థినికి సన్మానం



మంగపేట, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): మంగపేట ప్రభుత్వ ఇంటర్ ఎగ్గడి సరోజన శేషారెడ్డి కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లా టాపర్ గా ఎంపికైన తాలూకా సంపత్ కుమార్తె తాలూకా మధులతను మంగళవారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగపేట మండల కమిటీ కమలాపురం గ్రామ కమిటీ సంయుక్తంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘము నాయకులు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి జిల్లా టాపర్గా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపికైనందుకు చాలా సంతోషకరమన్నారు. చదువులో మంచి ర్యాంకులు సాధించిన వారికి ఇదే విధంగా ప్రతి సంవత్సరం సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని సంఘ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ర్యాంకర్ తండ్రి సంపత్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాదర్బార్ మాగనూర్(ఏప్రిల్ 14 ):- మాగనూర్ మండల కేంద్రంలో 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సగరం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కు పూలమాలవేసి అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు అని ఆయన యావత్ భారతదేశానికి గర్వకారణం అని నేడు ఆయన అందించిన భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి రక్షణగా నిలుస్తున్నాయని సమాజంలో అసమానతలు తొలగి అందరు సమానంగా ఎదగాలని అంబేద్కర్ గారు కలలు కన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు తంగిడి వెంకటయ్య, బైరంపల్లి నారాయణ, గ్రామ పెద్దలు కుమ్మరి దేవేంద్రప్ప, చాకలి లింగప్ప, అలంకుంట ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం నాయకులు సగరం మధు, మహేష్, సతీష్, శంకర్, పవన్, ఎల్లప్ప, అయిలప్ప, వసంత్ కుమార్, అర్జున్, రవి, మధు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం మండల కేంద్రంలో ఘనంగా భారత రాజ్యాంగం నిర్మాత 135 వ జన్మదిన వేడుకలు

సంగెం ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:సంగెం మండలం కేంద్రంలో లోహిత ,రామచంద్రాపురం, షాపురం, గవిచర్ల, కాపులకనపర్తి , అలాగే మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ పంచాయతీలలో భారత రత్న రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానాయకుడు ప్రపంచ దేశాల గర్వంగా చెప్పుకునే వ్యక్తి ఆయన భారత దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు అనే ఆయుధం ఇచ్చి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అని వారు తెలిపారు అలాగే ఆయన ఒక మంచి మాట అన్నారు మీ బానిసత్వంన్ని మీరే పోగొట్టుకొవాలి అని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని



కోరారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు సంగెం పోలీసుల బృందం గ్రామ సర్పంచులు, వార్డు నంబర్స్, కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దౌలత్‌నగర్‌లో ఘనంగాఅంబేద్కర్ జయంతి వేడుకలు



పర్వతగిరి, (ప్రజాదర్బార్), ఏప్రిల్ 14:మండలములోని దౌలత్‌నగర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐలపాక స్వరూప, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, యువకులు, గ్రామ నాయకులు, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పలువురు ప్రసంగాల్లో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బర్ల రాజశేఖర్ మాట్లాడుతూ "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గం మనందరికీ దిశానిర్దేశం చేస్తుంది. సమానత్వం, న్యాయం, విద్య అనే ఆయుధాలతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ మార్పుకు కృషి చేయాలి" అని అన్నారు. చివరగా ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు, యువకులకు అంబేద్కర్ యువజన సంఘం తరఫున నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడికుంద జి.పి లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

వట్‌పల్లి, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): వట్‌పల్లి మండలం మేడికుంద గ్రామ పంచాయతీ కార్యాలయంలో బి . ఆర్ . అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ గారిని ప్రపంచ జ్ఞాన జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, బడుగు బలహీన వర్గాల రక్షకుడు, సమసమాజ స్థాపకుడు అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఉపసర్పంచ్ నిర్మల, గ్రామ కార్యదర్శి చరణ్ రాజ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మొదట అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆయన చూపిన సమానత్వం, న్యాయం, విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. "విద్యే విముక్తి సాధనం



-- సమానత్వమే నిజమైన స్వేచ్ఛ" అనే అంబేద్కర్ గారి ఆశయం ప్రతి ఒక్కరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు.

## మండల వ్యాప్తంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు



బెజ్జంకి ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్):భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాల గ్రామ సర్పంచ్లు, గ్రామ పాలక వర్గాల,దళిత,ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు,చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ ను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం,సేవలు మరువలేనివన్నారు. కుల వివక్ష, అంటరానితనంపై పోరాడి సమాన హక్కుల కల్పనకు కృషి చేశారని అన్నారు. మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్,ఉప సర్పంచ్ దూమాల మహేష్,వార్డు సభ్యులు,స్థానిక ఎస్సై బోయిని సౌజన్య, మాజీ ఎంపీపీ నిర్మల, మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,మండల బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్ )రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఆయన సేవలను స్మరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంకు, గ్రామాల లో అబ్బుగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమంది లో అంబేద్కర్ ఒకరని, ఐక్య రాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని నేతలు ఆయన కీర్తిని చాటారు. అనంతరం వారికి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కురం రాము, కొత్తూరు వెంకటేశ్వరరావు, మరకాల లక్ష్మారెడ్డి, అర్చన అప్పారావు, సల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, April, 15, 2026

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 14, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీనగర్ నందానగర్ లోని చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి రంగారెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ పాల్గొని. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంక్షేమ సంఘం నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పాలపట్నం గ్రామపంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి



పినపాక, ఏప్రిల్ 14, ప్రజాదర్బార్: పినపాక మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి భూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ భీంరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగ రచనలో అంబేద్కర్ సేవలు మరవలేనివని తెలిపారు. అంబేద్కర్ సామాన్య కుటుంబంలో పుట్టి కుల వివక్షత పై, మహిళల అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. అంటరాని వారికోసం పోరాటం చేశారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక సర్పంచ్ అలివేలు, ఉప సర్పంచ్ నిట్ట శిరీష, వార్డు మెంబర్ తులసమ్మ, ఆశా కార్యకర్త నీలమ్మ, నరసింహారావు, సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చండూరు ఏప్రిల్ 14( ప్రజా దర్బార్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో మంజూరి అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి మంగళవారం చండూర్ మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. పల్లె శ్రీలత రాజు రూ: 34,500/–, నాగలగాని పల్లవి రూ : 27,000/–, దేశిడి రాములు రూ : 40,000/–, పల్లె ఇస్తారి రూ : 24,000/–, మునుకుంట్ల రేణుక రూ: 60,000/–, బోయపల్లి పద్మ రూ 10,000/– లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పల్లె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్, జిల్లా మాజీ కార్యదర్శి ఇర్గి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మా, వార్డ్ సభ్యులు సల్వాది కవిత మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి సైదులు, బొడ్డు ముత్తయ్య, సుంకరి శివనారి, పల్లె యాదయ్య, కొన్ రెడ్డి నర్సింహ్మా, ఇరిగి నర్సింహ్మా, ఇరిగి సాల్మన్,సల్వాది గౌతమ్, ఇరిగి శ్రవణ్,యూసుఫ్, బోయపల్లి సందీప్, నల్పరాజు మహేష్, జక్కలి శ్రవణ్,జంగం రవి, జగటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

బెజ్జంకి ఏప్రిల్ 14(ప్రజాదర్బార్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మండల బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ ఆయన అన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజ స్థాపనకు అందరూ పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్,మండల నాయకులు కొత్తపేట రామచంద్రం,దొమ్మాటి రాములు,సంగ రవి,బండి పెల్లి సునీత గౌడ్,వడ్లూరి సాయిలు,వడ్లూరి శ్రీనివాస్,లంకెల కిషన్ రెడ్డి,లింగాల లావణ్య,బుర్ర కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిత్యవసర సరుకుల పంపిణీ.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి నిత్యవసర సరుకులు అందజేశారు ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమంటే మనకు మనమే గౌరవించుకోవడం అని అర్థం అన్నారు దీనిలో భాగంగానే. 10 మంది పారిశుద్ధ్య కార్మికులను తాళ్లపల్లి సత్య ఉపాధ్యాయురాలు ఈ సన్మానాన్ని చేయడం జరిగిందన్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాల మాదిగ సంఘాల సభ్యులు పెద్దమనుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్.కె సబేరా బేగం. డిప్యూటీ తహసిల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్ ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వార్డు సభ్యులు అంబటి పద్మ సాయి కృష్ణ గౌడ్ నవీన్. షేక్ సమద్ ఎం దివ్యభారతి. నాయకులు షేక్ గౌస్ అంబటి



రవి. జీడి సునీల్. బత్తుల బాబు అంతర్పుల శంకర్ తాళ్లపల్లి రాములు ఆకారం బాలు తదితరులు పాల్గొన్నారు

# మరవెల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వట్‌పల్లి, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): వట్‌పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో బి . ఆర్ . అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేసి అంబేద్కర్ గారి జీవితం, ఆశయాలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన అపార కృషి గురించి వివరించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన పసునూరి రవీందర్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి సందేశాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే వట్‌పల్లి మండల ఎస్సై లవకుమార్ కూడా అంబేద్కర్ గారి జీవితం పై తన సందేశాన్ని తెలియజేశారు. కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేసి, హాజరైన అంబేద్కర్ యువజన సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భోజనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో




మరవెల్లి గ్రామ అంబేద్కర్ యువజన అధ్యక్షులు, సభ్యులు, మరవెల్లి సర్పంచ్, కార్యదర్శి, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## ...ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణ రక్షణ...డీజీపీ శివధర్ రెడ్డి

నిర్మల్, ఏప్రిల్ 14(ప్రజాదర్బార్, ప్రతినిధి) నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు. డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. వారోత్సవాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు




ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ... గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దార్శనికుడు డా.'బాబా సాహెబ్ అంబేద్కర్..



**నివాళులు అర్పించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి..**

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14: ప్రపంచ దార్శనికుడు భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. భారతరత్న డా॥ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో నరేష్ జాదవ్ , మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ , మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్,మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజా రెడ్డి, లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ



సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశానికే అత్యుత్తమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక విజనరీ లీడర్, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా భారతదేశానికి సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించారని అన్నారు.ఈ రోజు మనం ఆయన సిద్ధాంతాలను స్మరించుకోవడమే కాకుండా, సమాజంలో వివక్షను అంతం చేసి, అందరికీ న్యాయం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని, విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని,మన దేశ పురోగతి అంబేద్కర్ ఆశయాల సాకారంలోనే ఉందన్నారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం వెనకబడిన వర్గాల సంక్షేమనికి కట్టుబడి ఉండి వారి అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇల్లందకుంట, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్): బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన అసాధారణ సంకల్పంతో దేశానికి రాజ్యాంగాన్ని అందించి కోట్లాది మందికి హక్కులు, స్వేచ్ఛలు కల్పించారని కొనియాడారు. చిన్నతనంలో ఎదురైన అవమానాలను అధిగమించి విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహానుభావుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీస రాజయ్య, గుత్తికొండ రవి కుమార్, పెద్ది శివకుమార్, గురుకుంట్ల స్వామి, గూడెపు ఓదెలు, మ్యాదదా తిరుపతి రెడ్డి, గుండరపు సాయి, మారపల్లి వేణు, సామల రాజారెడ్డి, మట్ట అరవింద్ రెడ్డి, వంశీ, భోగం పృథ్వీరాజ్, కనుమల్ల రవీందర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు నాయకుల ఘన నివాళి..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో, బస్ స్టాండ్ ప్రాంగణంలో బాబా సాహెబ్ డా.బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, బిసి సంక్షేమ అధికారి సోనియా, ఆర్డీఓ స్రవంతి, ఈడి మనోహర్, వార్డుల కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


# నాచారం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



– నాచారం, ఏప్రిల్ 14(ప్రజాదర్బార్) డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో నాచారంలో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవా సంస్థ చైర్మన్ రాగిరి మోహన్ రెడ్డి, అధ్యక్షులు జ్యోతి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడే వాళ్లే నిజమైన దేశభక్తులు

ఆర్మూర్ ఏప్రిల్ 14( ప్రజా దర్బార్ ) ఆర్మూర్ నియోజకవర్గం లోని మచ్చర్ల గ్రామంలో మంగళవారం నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్మూర్ ఎంపీపీ, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్కా నర్సయ్య, ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రపతి ఉత్తర్వులను తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం సమానత్వం, న్యాయం కోసం రూపొందించబడిందని, రాజ్యాంగాన్ని కాపాడే సైనికుడే నిజమైన దేశభక్తుడు అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, మచ్చర్ల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంబేద్కర్ సేవలు
# భారత దేశానికి శాశ్వత మార్గ దర్శకాలు

## సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా.

కొత్తూరు, ఎప్రిల్ 14 (ప్రజా దర్బార్): బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు భారత దేశానికి శాశ్వత మార్గదర్శకాలు అని భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకున్న సందర్భంగా కొత్తూరు మండలం లోని గూడూరు గ్రామ పంచాయతీ వద్ద గ్రామ మంగళవారం సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా గ్రామ పంచాయతీ కార్యదర్శి దీపిక ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,వార్డు సభ్యులు, ప్రజా సంఘాల తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు భారతదేశానికి శాశ్వత మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితం మొత్తం ఆచరించి చూపారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు కల్పించడమే కాకుండా, ఆ హక్కులను రక్షించే బలమైన వ్యవస్థను కూడా నిర్మించారని కొనియాడారు.నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. విద్య, క్రమశిక్షణ, కృషి ద్వారా వ్యక్తిగతంగా ఎదగడమే కాకుండా, సమాజ అభివృద్ధికి కూడా కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కులమత భేదాలు లేకుండా అందరూ సమానంగా జీవించే సమాజ నిర్మాణమే అంబేద్కర్ అసలు లక్ష్యమని గుర్తు చేశారు.అలాగే హక్కులతో పాటు విధులను కూడా సమర్థంగా నిర్వర్తించడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛలను సద్వినియోగం చేసుకుంటూ, దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. చట్టాలను గౌరవించడం, సామాజిక



బాధ్యతను గుర్తించడం, పరస్పర గౌరవంతో జీవించడం వంటి విలువలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలి అని తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా ప్రాచుర్యానికి, సమాన అవకాశాల కల్పనకు కట్టుబడి ఉండాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, పంచాయతీ కార్యదర్శి దీపిక, వార్డ్ సభ్యులు గుండు జ్ఞానేశ్వర్, పెళ్లిమడుగు అరవిందు గౌడ్, మీసాల సప్న సదానందం, మోడీ వినోద దర్శన్, మైలారం దయానంద్,మైలారం దేవేందర్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,ఆశా వర్కర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ తోపాటు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. భారత దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# రాష్ట్రంలో భూతగాదాలకు ఇక చెక్..
# సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్..!

కొత్తూరు, ఎప్రిల్ 14 (ప్రజా దర్బార్): రాష్ట్రంలో భూ పరిపాలనను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా సర్కార్ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. ఇకపై సర్వే నంబర్ల వారీగా డిజిటల్ సర్వే పూర్తి కాకుండా రిజిస్ట్రేషన్లు నిర్వహించకూడదని భావిస్తోంది. దీనికోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను సమన్వయం చేస్తూ భూ భారతిలో ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూమికి సంబంధించిన దస్తావేజులు ఉంటే ప్రాసెస్ పూర్తవుతుంది. కానీ, క్షేత్రస్థాయిలో ఆ భూమి ఉందా? సరిహద్దులు సక్రమంగా ఉన్నాయా? అనేది రిజిస్ట్రేషన్ అధికారుల పరిధిలోకి రాదు.

**అధికారులకు సవాల్‌గా..**

దీని వలన ఒకే సర్వే నంబర్‌పై డబుల్ రిజిస్ట్రేషన్లు జరగడంతో వివాదాలు మొదలవుతున్నాయి. అంతేగాక ప్రభుత్వ, ప్రైవేటు భూముల మధ్య స్పష్టత లేకపోవడం, వాటిని గుర్తించేందుకు అధికారులకు సవాల్ గా మారుతున్నది. ఇరు పార్టీల మధ్య రిజిస్ట్రేషన్ల ప్రాసెస్ ముగిసిపోయిన తర్వాత వివాదాలు మొదలు అవుతున్నాయి. అధికారుల రికార్డుల ప్రకారం ప్రస్తుతం సుమారు 70 శాతం కంటే ఎక్కువ కేసులు భూ వివాదాలతోనే కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నట్లు చెప్తున్నారు. దీంతోనే ఈ కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**కొత్త విధానంతో ఇలా..?**

కొత్త విధానంలో సర్వే , రిజిస్ట్రేషన్ ప్రక్రియలు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి.ఎవరైనా భూమిని అమ్మాలనుకున్నప్పుడు, ముందుగా సర్వే కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత డిజిటల్ కో ఆర్డినేట్స్ ఆధ్వర్యంలో ఆధునిక టెక్నాలజీ ద్వారా భూమి అక్షాంశాలు, రేఖాంశాలను గుర్తిస్తారు. నిర్దేశిత సర్వేయర్లు సర్వేను మానిటరింగ్ తోపాటు డిజిటల్ రికార్డ్స్ లో నమోదు చేస్తారు. ఆ తర్వాత సరిహద్దులు ఖరారైన వెంటనే ఆ వివరాలు ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో అప్‌డేట్



అవుతాయి. పోర్టల్‌లో సర్వే డేటా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో క్రయవిక్రయాలు జరుగుతాయి. ఈ విధానంతో రిజిస్ట్రేషన్ శాఖలో గణనీయమైన మార్పులు కనిపించనున్నాయి. భూ వివాదాల కొత్త కేసులు 80 శాతం నుంచి 90 శాతం తగ్గే ఛాన్స్ ఉన్నది. డబుల్ రిజిస్ట్రేషన్లు 100 శాతం తగ్గుతాయి. కోర్టుల్లోని పెండింగ్ కేసులు కూడా క్రమంగా క్లియర్ అవుతాయని ఆఫీసర్లు తెలిపారు.

**టైటిల్ గ్యారంటీ..**

భూ పరిపాలన నిపుణుల విశ్లేషణ ప్రకారం కేవలం కాగితాల మీద రిజిస్ట్రేషన్ కాకుండా, క్షేత్రస్థాయి కొలతలతో రిజిస్ట్రేషన్‌ను లింక్ చేయడం వల్ల 'టైటిల్ గ్యారెంటీ' లభిస్తుంది. దీని వల సామాన్య రైతులకు, రియల్ ఎస్టేట్ రంగానికి మరింత భరోసా లభిస్తుందని ఎక్స్ పర్ట్స్ వివరిస్తున్నారు. మరోక వైపు సర్వే చేసిన భూమికి ఆధార్ లాంటి యూనిక్ నంబరును కేటాయించడం వలన, భూమాఫియాకు అడ్డుకట్ట పడటమే కాకుండా, రాష్ట్ర ఖజానాకు కూడా పారదర్శకమైన ఆదాయం సమకూరుతుందని వివరించారు. భూ భారతి ద్వారా రాబోతున్న ఈ మార్పులు సామాన్యుల భూమికి రక్షణ కవచంగా నిలుస్తుందని అధికారులు చెప్తున్నారు.

# ఓటీపీతో మృతుల కుటుంబాలకు రేషన్ బియ్యం...

### - మరణించిన వారికి రేషన్ బియ్యం..
### - ఏండ్లు గడుస్తున్న రేషన్ కార్డులో తొలగించని మృతుల పేర్లు..

మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:- మరిపెడ మండలంలో 48 గ్రామపంచాయతీలో సాధారణంగా రేషన్ దుకాణం పరిధిలో ఎవరైనా మరణిస్తే ఆ వ్యక్తి పేరును కార్డు నుంచి తొలగిస్తారు. ఓ కుటుంబంలోని సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే రేషన్ కార్డును రద్దు చేస్తారు. కానీ ఈ ప్రక్రియ నాలుగేళ్లుగా జరగకపోవడం వల్ల పేర్లు అలాగే కొనసాగుతున్నాయి. సంబంధిత కుటుంబాలు ప్రతి నెలా బియ్యం తీసుకుంటున్నాయి. పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు సైతం వీటిపై దృష్టి సారించడం లేదని అర్థమవుతుంది. ఈ కారణంగా ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతోంది. మరిపెడ మండలం భూక్య తండాలో దాదాపుగా మరణించి ఆరు సంవత్సరాలు అవుతుంది. ఆయన తండ్రి సైతం నాలుగేళ్ల కిందట మృతి చెందిన వివిధ గ్రామాలలో పేర్ల మీద కుటుంబ సభ్యులు రేషన్ బియ్యం తీసుకుంటున్నారు. జరగాల్సింది మండల రెవెన్యూ అధికారులు రేషన్ డీలర్ల నుంచి ఎప్పటికప్పుడు మృతులు, ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వివరాలు అడిగేవారు. కానీ కరోనా సమయం నుంచి ఆ వివరాలు సేకరిం చపోవడంతో వారి పేర్లు, కార్డులు అలాగే కొనసాగుతున్నాయి. ఆ వివరాలు సమర్పిస్తే డీలర్‌కు వచ్చే కోటా బియ్యం తగ్గిపోవడంతో కమీషన్ తగ్గిపోతుంది.గ్రామ పంచాయతీల్లో మరణ ధ్రువీకరణ పత్రం తీసుకున్నప్పుడు, అక్కడి నుంచి మృతుల వివరాలు సేకరించి, రేషన్‌తో పాటు పింఛన్లు తొలగించేవారు. కానీ ప్రస్తుతం ఈ ప్రక్రియ మొత్తం మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో జరుగుతుండటంతో వివరాలు తెలియకుండా పోతున్నాయి.మృతుల వివరాలు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సేకరించి వారి పేర్లను గ్రామాలలో తొలగించే విధంగా చూడాలి.ఈ-కేవైసీ ప్రక్రియ



ను కూడా వంద శాతం పూర్తయ్యేలా చర్యలు చేపడతామని చెప్పారు.రేషన్ కార్డులో మృతుల వివరాలు తొలగించేందుకు, పారదర్శకత పాటించేందుకు ప్రభుత్వం ఈ-కేవైసీ విధానాన్ని ప్రారంభించింది.ఈ కారణంగా ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతోంది. మరిపెడ మండలం భూక్య తండాలో దాదాపుగా మరణించి ఆరు సంవత్సరాలు అవుతుంది. ఆయన తండ్రి సైతం నాలుగేళ్ల కిందట మృతి చెందిన రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని మొదట్లో కంగారు పెట్టారు.అందుకు థంబ్ పెట్టాలని తెలిపారు. రెండుసార్లు గడువు కూడా పెంచారు. అయినా ఇంకా చాలామంది చేసుకోలేదు.వేలిముద్రలు పడని కొంతమందికి వెసులుబాటు కల్పించారు. వారు ఓటీపీ చెబితే సరిపోతుంది. దీన్ని ఆసరాగా తీసుకొని మృతుల కుటుంబాలు చనిపోయిన వారి పేరిట బియ్యాన్ని వివిధ గ్రామాలలో లబ్ధిదారులు అందుకుం టున్నాయి.

# అంబేద్కర్ అందరివాడు..
## ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 14(ప్రజాదర్బార్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని తహసిల్దార్ రాపేల్లి రాముడు,ఎస్సై సులువ వెంకటేష్ లు అన్నారు.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు,వివిధ సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు,అధికారులు మాట్లాడుతూ..రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చిన హక్కులు,రిజర్వేషన్ల వల్లే బడుగు,బలహీన వర్గాల వారు ప్రజా ప్రతినిధులు అవుతున్నారని,ఉద్యోగావకాశాలు పొందుతున్నారన్నారు.వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు.ఆయన రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ -3 ప్రకారము తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్సై సులువ వెంకటేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రత పై పలు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాపేల్లి రాముడు,సబ్ ఇన్స్పెక్టర్ సులువ వెంకటేష్ లతో పాటు,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జూపాక ఉమామహేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాండ్ర రాజేష్,రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పాల రాజేశం,గ్రామ సర్పంచ్ బంగారి



రమేష్,ఉప సర్పంచ్ గోలి సుధాకర్,సర్పంచ్ లు తుల మనోహర్ రావు,బుషి సదాశివారెడ్డి,మంతెన రాజయ్య,మిట్టపల్లి కొమురయ్య,మామిడి లత - అశోక్,ఆర్ఐ వజీద్ ఆలీ,మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్,నునేటి సంపత్,మాజీ జెడ్పిటిసి లు లంక సదయ్య,వంగల తిరుపతి రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,మాస్టి సంఘం జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య,మార్కెట్ డైరెక్టర్ లు ధ్యాగేటి రామచంద్రం,ఎనగంటి రవి,మాజీ ఎంపీటీసీ లు మొగిలి సదానందం,పొట్యాల మొదయ్య,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,ఉప సర్పంచ్ అల్లం దేవేందర్,జీపివో రాజు,అంబేద్కర్ సంఘం నాయకులు,వివిధ సంఘాల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు,యువత,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో ఘనంగా బాబా సాహెబ్
# డా.బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు


### - ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నా జిల్లా కలెక్టర్ రాజర్షి షా..- అంబేద్కర్ సేవలను కొనియాడిన ఎంపీ, ఎమ్మెల్యే..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బాబా సాహెబ్ డా.బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి, జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు ఆహ్వానితులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించి, వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతులను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ లు అందజేశారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత పోస్టర్ లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రాణాదత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్టాంపులతో రూపొందిస్తున్న అంబేద్కర్ చిత్రపటంపై కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు జైభీమ్ స్టాంప్ ను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న వాక్ స్వాతంత్ర్యం, సమానత్వం కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమయ్యాయని కొనియాడారు. దేశంలో ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరూ శాంతియుతంగా కలిసి ఉండడానికి రాజ్యాంగమే దిక్సూచి అని సూచించారు. ముఖ్యంగా విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, "బోధించు, సమీకరించు, పోరాడు" అనే అంబేద్కర్ పిలుపును గుర్తుచేశారు. జిల్లాలో విద్యా ఫలితాలను పరిశీలిస్తే బాలికలు మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారని, బాలురు సైతం చదువుపై మరింత దృష్టి సారించి సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువతకు కేవలం ఇంజనీరింగ్, డాక్టర్ వృత్తులే కాకుండా డిజిటల్ మార్కెటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక రంగాలలో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఇందులో భాగంగా 10 పాఠశాలల్లో 'లెర్న్ స్మార్ట్ విత్‌ఆ×' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సంక్షేమ రంగంలో భాగంగా ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, ఆరో వాటర్ ప్లాంట్లు, గీజర్ల ఏర్పాటు వంటి పనులు పూర్తి చేశామని వివరించారు. అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం మూడు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని స్పష్టం చేశారు. అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిజాయితీతో కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం, సమన్యాయం సాధించడమే మన లక్ష్యం కావాలని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ విచ్ఛిన్నం అవుతుందని భావించినా, అంబేద్కర్ అందించిన అద్భుతమైన రాజ్యాంగమే నేడు మనల్ని ప్రపంచ నాయకుడిగా నిలబెట్టిందని కొనియాడారు. రాజ్యాంగంలోని సామాజిక సూత్రాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అమలు చేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ సూచనల మేరకు శాంతిభద్రతలను కాపాడటంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో 60 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరుస్తున్నామని వివరించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, బాధితులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించడమే తమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ,అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లే నేడు భారతదేశం ప్రపంచ దేశాలకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకుందని కొనియాడారు. కేవలం హక్కులకే పరిమితం కాకుండా పౌరుల బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. దళిత వర్గాలు కేవలం రిజర్వేషన్లపైనే ఆధారపడకుండా, జనరల్ కోటాలో కూడా అవకాశాలు సాధించి అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యే అసలైన ఆయుధమని, అంబేద్కర్ కష్టపడి చదివి సాధించిన ప్రగతి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతో పాటు సాధారణ బ్యాంకింగ్ పథకాలను సైతం సద్వినియోగం చేసుకోవాలని, దళిత జాతి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి ఫలాలు లభిస్తున్నాయని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొంది గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన జైనథ్ మండలం ఆడ గ్రామానికి చెందిన అవినాష్ ను శాలువాతో కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీలు సన్మానించి, వనిత డైరెక్టర్ గా అంబేద్కర్ జీవిత చరిత్ర పై రూపొందించిన వీడియో సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, బిసి సంక్షేమ అధికారి సోనియా, ఆర్డీఓ స్రవంతి, ఈడి మనోహర్, రవాణా శాఖ అధికారులు రవీందర్, శ్రీనివాస్, హరింద్ర, వార్డుల కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం...



లోకేశ్వరం ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్)అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని లోకేశ్వరం మండల వ్యాప్తంగా మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి లోకేశ్వరం సర్పంచ్ దార్వాడి కపిల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పిప్రి గ్రామంలో కండెల అనిత ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలు మంగళ హారతులతో వచ్చి ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలు నీలి రంగు జెండాలతో, యువకుల జై భీమ్ నినాదాలతో గ్రామం అంతా పండగ వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు వక్తలు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలని అప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరం సంతోషంగా ఉండగలుగుతామని అన్నారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ జీవిత లక్ష్యాలను సాధించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**రాయపోల్ ఏప్రిల్ 14 (ప్రజా దర్బార్)**:భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావిగా మాత్రమే కాకుండా సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషిచేసి దేశానికి మార్గదర్శిగా ఎదిగిన తీరు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. సామాజిక అసమానతలు తీవ్రంగా ఉన్న కాలంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే అంటరానితనం, వివక్షలను ఎదుర్కొన్నారు. ఈ అనుభవాలే ఆయనలో సమానత్వ భావనకు పునాది వేశాయని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస, ఎంఈఓ రాజగోపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్వనూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ దళిత బహుజనులు శ్రామికులు కర్షకులు కార్మికులు రైతులు మహిళలు సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి, హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడు. ప్రపంచ దేశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దివాస్ గా ప్రకటించడం జరుగుతుందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని భారత దేశంలో మాత్రం కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరం. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదివి ప్రపంచ స్థాయి మేధావిగా ఎదిగారు. భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించిన ఆయన సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో పొందుపరిచారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చట్ట పరిరక్షణలు తీసుకొచ్చారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే ఆయన పిలుపు సమాజ మార్పుకు దిక్సూచి అయ్యిందన్నారు. అణగారిన వర్గాల బాధలను తన బాధగా భావించి వారి అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసినందునే ప్రజలు కొనియాడుతున్నారు. అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రేరణనిస్తున్నాయి. కాబట్టి అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడితేనే




ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కొంగరి దయాకర్, సిఆర్పి యాదగిరి, విజయ్ కుమార్, సురువు రాములు, తుడుం స్వామి, మల్లేశం, నర్సింలు, తుడుం ప్రకాష్, తుడుం ప్రశాంత్, ఊసన్న గళ్ళ ఎల్లయ్య, ఊసన్న గళ్ళ స్వామి, సత్తుగారి కిష్టారెడ్డి, తుడుం నరసింహారావు, యూసుఫ్, బ్యాగరి స్వామి, బ్యాగరి సతీష్ ,బ్యాగరి విష్ణు ,పుట్ట కరుణాకర్, గూని నందు, దళిత సంఘాల నాయకులు వివిధ పార్టీ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 14(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పొదిలా రవికుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారుమండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ సోమల వెంకటేశం ,సబ్ ఇన్స్పెక్టర్ తఖియోద్దీన్ ,అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు అరిగే మైపాల్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, వార్డు సభ్యులు నజీరుద్దీన్ ,కరుణాకర్, జాన్సన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శైలజ, జూనియర్ అసిస్టెంట్ సంతోష్. బండారి యాదగిరి, కసిర బోయిన గోపాల్ ,పాముల రాజు, కోట జహంగీర్, అశోక్ ,జిపిఓ కుమార్, సర్వేర్ శ్రీనివాస్, కోట సురేష్, భూక్య లచ్చిరాం,జింకల ఎల్లేష్ యాదవ్ ,పట్నం శ్రీనివాస్, కొండ హరినాథ్, పోలీస్ శాఖ సిబ్బంది ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# వివిధ గ్రామాలలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**మునగాల ఏప్రిల్ 14(ప్రజా దర్బార్)** దేశం గర్వించదగ్గ నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల, వాడవాడల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మునగాల ఎమ్మార్వో సరిత, మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ లు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ భూమిపై జీవించిన ఓ అద్భుతం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని, ఆయనతో జీవించిన వారు అదృష్టవంతులు అని అన్నారు. ఇప్పుడు మహనీయుడు మనతో లేకపోయినా ఆయన ఆశయాలు సజీవంగా ఉన్నాయని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ మొదటి ప్రత్యేకత భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన అపూర్వ సేవ రాజ్యాంగ సభ, గ్రాఫిక్ కమిటీ చైర్మన్ గా ఆయన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం చేయమని మూల సూత్రాలను దేశానికి అందించారు. ఆయన రచించిన రాజ్యాంగం ఇప్పటికి ప్రపంచంలో అతి ప్రగతి శీలమైనదిగా ప్రశంసలు అందుకుంటుందని అన్నారు. మత, విద్యా వంతుడిగా ఆయన సాధించిన విజయాలు కొలంబియా యూనివర్సిటీ లండన్ ఎకనామిక్స్ లో డాక్టర్ సంపాదించిన ఆయన భారతీయుల్లో అత్యంత విద్యావంతుడుగా నిలిచారని అన్నారు విద్య ద్వారా దళితులు ఎదగాలని ఆయన బోధించారన్నారు హైదరాబాదులోని యూనివర్సిటీలో విద్యార్థులు ఆయన జీవిత చరిత్ర చదివి వేలన పొందుతున్నాను అని అన్నారు ఆయన విద్య ఆదర్శాలు ఇప్పటికీ దేశవ్యాప్తంగా అమరవుతున్నాయని అన్నారు ఇండియాలో ఉంటూ అమెరికాలోని లైబ్రరీలో పుస్తకాలు తెప్పించుకుని చదివిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన కష్టపడితేనే మన అద్భుత రాజ్యాంగం అని అన్నారు. అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగమే ఇప్పటికి అమలవుతుందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో ఎస్సీ ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు సమాన అవకాశాలు ఈ రాజ్యాంగం నుండే సాధ్యమైతున్నాయని అన్నారు. వారు అందించిన గొప్ప అవకాశాన్ని రాజ్యాంగాన్ని గౌరవించి దానిలో పొందుపరిచిన వాటిని గౌరవించమే అంబేద్కర్ కు మనం ఇచ్చే గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎంపిఓ నరేష్, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,



సీపీఎం మండల పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మునగాల మండల ఎంఎస్పి అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, అంబేద్కర్ యువజన సంఘం జాన్ సుందర్, శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు సుధీర్, అమరనాథ్, మేరిగ శ్రీను, బండారు రామకృష్ణ, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం

### - వ్యక్తికి తీవ్ర గాయాలు



నాగారం ప్రజాదర్బార్:(ఏప్రిల్ 14 )సూర్యాపేట జనగాం జాతీయ రహదారి 365 బి పై నాగారం బంగ్లా హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన వట్టెపల్లి సతీష్ (36)నాగారం నుండి ఈటూరు వెళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద డివైడర్ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న నాగారం సిఐ నాగేశ్వరరావు ఎస్ఐ ఎస్ చిరంజీవి ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని హాస్పిటల్ కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో కూసుమంచి విద్యార్థినికి తృతీయ బహుమతి

- అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీ
- మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క చేతుల మీదుగా బహుమతి ప్రదానం
- జ్ఞాపిక, ప్రశంస పత్రం, రూ.1000 నగదు బహుమతి అందజేత
- ఖమ్మం జిల్లా స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించిన రమ్య

**పాలేరు , ఏప్రిల్ 14 ప్రజాదర్బార్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో కూసుమంచి ఎస్సీ బాలికల వసతి గృహానికి చెందిన విద్యార్థిని రాష్ట్రంలో మూడో స్థానాన్ని సాధించి ప్రతిభ చాటుకుంది."బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం -- మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో (ప్రీ-మెట్రిక్ కేటగిరీ) కూసుమంచి ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థిని ఎన్. రమ్య రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా విజేత విద్యార్థిని రమ్యకు జ్ఞాపిక, ప్రశంస పత్రం, రూ.1000 నగదు బహుమతి ప్రదానం చేశారు.అదేవిధంగా ఇదే పోటీలో ఖమ్మం జిల్లా స్థాయిలో కూడా రమ్య ప్రథమ స్థానాన్ని



సాధించి ప్రతిభను చాటుకుంది. ఆమె సాధించిన ఈ విజయంతో కూసుమంచి ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చిందని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి జి. వినోద పాల్గొన్నారు. ఈ విజయానికి అవకాశం కల్పించిన రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్, అదనపు సంచాలకులతో పాటు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జ్యోతి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవూఫ్ లకు విజేత రమ్య, వసతి గృహ సంక్షేమ అధికారి వినోద కృతజ్ఞతలు తెలిపారు. రమ్య సాధించిన ఈ విజయంపై స్థానికులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ,జయంతి వేడుకలు

- మాలమహానాడు ఆధ్వర్యంలో జై భీమ్ నినాదాలు






రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14 ( ప్రజాదర్బార్)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ,జయంతి సందర్భంగా మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి రాజారమేష్,వైస్ ఛైర్మన్ మిట్టపల్లి సరిత శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివారం సంత వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీలకు అతీతంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాలమహానాడు పతాకాన్ని ఆవిష్కరించి,



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు.బి ఆర్ ఎస్ పార్టీకార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి రాజారమేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు.బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దన్ సింగ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు.నాగార్జున కాలని సమీపంలోని జాడి కిషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళిత పక్షపాతి, గొప్ప సంఘ సంస్కర్త,అణగారిన వర్గాల హక్కులకోసం పోరాడిన నాయకుడు,సమాజంలో స్త్రీ కి సమాన అవకాశాలను కల్పించి సమాజానికి గొప్పబవిస్యతును ఇచ్చిన నాయ కుడన్నారు. సమసమాజం కోసం భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహానాయకుడైన అంబేద్కర్ ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆ మహనీయుడు ఆశయసాధనలో ముందుకెళ్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సి లర్స్, నాయకులు,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్,పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ కౌన్సిలర్స్, పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్స్,మహిళా నాయకురాళ్ళు,మాలమహానాడు నాయకులు,తదితర రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్గ, సామాజిక పోరాటాల్లో ప్రజలు పాల్గొనటమే అంబేద్కర్ కి ఇచ్చే నిజమైన నివాళి

## - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు




**ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 14...(ప్రతినిధి)**వర్గ ఉద్యమాలు, సామాజిక ఉద్యమాలలో ప్రజలు పాల్గొనడమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు అన్నారు. ఈరోజు కోడుమూరు డివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బొడ్డు మధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కు నిజమైన నివాళి అంటే ప్రజలందరూ వర్గ సామాజిక పోరాటాలు పాల్గొని ఆయన అన్నారు. ఈ దేశంలో కులం, వర్గం పెనవేసుకొని ఉన్నాయని, అందుకే రెండింటి పైన ఒకేసారి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్ర పాలకవర్గం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసేయాలని చూస్తుందని దాన్ని రక్షించుకోవడం నేడు ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యం అని, అందుకే రాజ్యాంగ రక్షణ కోసం ప్రజలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అదే అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ సీనియర్ నాయకులు నక్కనబోయిన శాంతారావు, భయ్యా లక్ష్మణ్, కొమెర ఉపేందర్, కొదుమూరు అధ్యక్ష కార్యదర్శులు బందెల జగదీష్, నక్కనబోయిన రాజేష్, కొదుమూరు డివైఎఫ్ఐ గ్రామ కమిటీ సభ్యులు. బోళ్ళ కృష్ణ బోళ్ళ ఉపేందర్, శ్రీ రాముల మల్లికార్జున్, రచబంటి రాజు, కోడి సాయి, దొడ్డ వేణు, మంద సతీష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# జిల్లా ఆస్పత్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14(ప్రజా దర్బార్ జిల్లా ప్రతినిధి)**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, హాజరయ్యారు .ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి,ఆర్థోపెడిక్ బాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి. శేఖర్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ ఆస్పత్రిలోని ప్రతి సిబ్బంది కుటుంబంల వ్యవహరించి వైద్య సేవలు జిల్లా ప్రజలకు ఉన్నత స్థితికి తీసుకువెళ్లాలని



కోరారు. ఆర్థోపెడిక్ విబాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి.శేఖర్ స్వంత ఖర్చులతో లక్ష రూపాయల విలువగల చీరలను 60మంది శానిటరీ మహిళలకుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సూర్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర గారు,వైస్ చైర్మన్ బాదం రమేష్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ,డాక్టర్ రోహిత్, ఏ.డి.వసంత్ కుమార్, అరే ఆలయ పర్యవేక్షకులు గాలిబ్, నర్సింగ్ సూపరింటెంట్,హెడ్ నర్సులు,నర్సింగ్ అధికారులు,స్థానిక కౌన్సిలర్లు మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

## - రాయికోడ్ భారీ బైకు ర్యాలీతో ఘనంగా వేడుకలు

ప్రజా దర్బార్ ఏప్రిల్ 14 రాయికోడ్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వివిధ పార్టీల నాయకులు కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు అంబేద్కర్ కూడలి నుండి రాయికోడ్ ఎక్స్ రోడ్ వరకు బైకు ర్యాలీ ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో పలు గ్రామాల అంబేత్కర్ సంఘాలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యశోద వైద్యుల అద్భుతం: 'ఎక్మో'తో యువతికి పునర్జన్మ

**- వరుసగా ఆరు రోజుల పాటు జీవనాధార చికిత్స**

**- సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం**






**ప్రజాదర్బార్,కరీంనగర్ :** చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఒక 29 ఏళ్ల యువతిని సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్యులు అత్యాధునిక వైద్య సాంకేతికతతో మృత్యుంజయురాలిగా తీర్చిదిద్దారు. అత్యంత విషమ స్థితిలో ఆసుపత్రికి వచ్చిన ఆమెకు వా-జుజమీా (వెనో-ఆర్టీరియల్ ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్) చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు.అత్యంత క్లిష్ట పరిస్థితిలో రాక:బాధిత మహిళను రాత్రి వేళలో అత్యంత ప్రమాదకర స్థితిలో ఆసుపత్రికి తరలించారు. సెప్టిక్ షాక్ కారణంగా ఆమె గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు రక్తపోటు (ధీూ) ప్రమాదకర స్థాయికి పడిపోయింది. సాధారణ మందులు పనిచేయని స్థితిలో, పరిస్థితి తీవ్రతను గుర్తించిన డా. ఎం.వి. రావు నేతృత్వంలోని క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్ మరియు పల్మనాలజీ విభాగాల వైద్యులు తక్షణమే ఆమెను ఎక్మో (జుజమీా)పై ఉంచాలని నిర్ణయించారు. జీవనాధార యంత్రం 'ఎక్మో':ఎక్మో అనేది గుండె మరియు ఊపిరితిత్తులు పూర్తిగా వైఫల్యం చెందినప్పుడు వాటి పనిని తాత్కాలికంగా భర్తీ చేసే యంత్రం. ఇది శరీరం నుంచి రక్తాన్ని గ్రహించి, అందులో ఆక్సిజన్‌ను కలిపి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి తిరిగి శరీరంలోకి పంపుతుంది. తద్వారా గుండె, ఊపిరితిత్తులకు విశ్రాంతి లభించి, అవి కోలుకోవడానికి సమయం దొరుకుతుంది. ఈ యువతి విషయంలో ఆరు రోజుల పాటు నిరంతరం ఎక్మో చికిత్స అందించగా, ఆమె గుండె క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంది.సమయమే ప్రాణాధారం:వైద్యులు అందించిన మెరుగైన చికిత్సతో కోలుకున్న యువతిని పూర్తి ఆరోగ్యవంతురాలిగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ నిపుణుడు డా. ఎం. కార్తిక్ మాట్లాడుతూ.. ఎక్మో వంటి అత్యాధునిక చికిత్సలు కొన్ని ప్రత్యేక ఆసుపత్రుల్లోనే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఇలాంటి వసతులున్న కేంద్రాలకు వీలైనంత త్వరగా తరలించడం ద్వారా మరణాల రేటును తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# కళ్వెం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాదర్బార్ న్యూస్/లింఘాల ఘనపురం రూరల్:** భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం-కళ్వెం,అధ్యక్షులు మబ్బు క్రాంతి కుమార్ అధ్యక్షతన భీమ్ బైక్ ర్యాలీ మరియు అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి భీమ్ బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జయంతి వేడుకలలో కేక్ కట్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ గారి జయంతిని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి ప్రొఫెసర్ చిటకోడురు బిక్షపతి మాట్లాడుతూ అంబేద్కర్ గారు అంబేద్కర్ గారు గొప్ప ఆర్థికవేత్త,న్యాయ కోవిదుడు,ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించారు.సమసమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుకున్నారని,అలాగే అంబేద్కర్ గారి యొక్క జీవిత చరిత్రను ప్రజలలోకి తీసుకెళ్లాలని కులాలకు,మతాలకు అతీతంగా అంబేద్కర్ గారి జయంతిని జరుపుకోవాలని మాట్లాడడం జరిగింది,అలాగే లెక్చరర్ మబ్బు పరశురామ్, డా.మబ్బు సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్ళి రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేయాలని మాట్లాడారు.అదే విధంగా అందరూ వక్తలు అంబేద్కర్ గారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ యువజన సంఘాల సమాఖ్య నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.

# మూడో వార్డులో చెత్త కుప్పలు....దోమల బెడద

**- పారిశుద్ధ్యం లేక ప్రజల అవస్థలు**

**- అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**





**జగదేవపూర్, ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్):** జగదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మూడవ వార్డులో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వార్డులో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో కాలనీ ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. మురికికాలువలను రోజుల తరబడి శుభ్రం చేయకపోవడంతో దోమల లార్వా విస్తరించి, దోమల వ్యాప్తి తీవ్రస్థాయికి చేరింది. కాలువల్లో నిల్వ నీరు పేరుకుపోవడం, చెత్త తొలగింపు పనులు నిర్లక్ష్యానికి గురికావడంతో దోమలు విపరీతంగా పెరిగాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో చిన్నారులు, వృద్ధులు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దోమల కారణంగా జ్వరం, వైరల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ పాలకులు, కార్యదర్శి పారిశుద్ధ్య పనులపై సరైన దృష్టి సారించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని వార్డువాసులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చెత్తాచెదారాన్ని తొలగించి, మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లింపు వంటి చర్యలు చేపట్టాలని సర్పంచ్, కార్యదర్శిని మూడవ వార్డు ప్రజలు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# చందేపల్లిలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

**-ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ**

**- "జై భీమ్" నినాదాలతో మారుమోగిన గ్రామం**



**మోటకొండూరు ప్రజాదర్బార్ ఏప్రిల్ 14 :** మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో డా.బి.ఆర్. అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జే.బి.రాజు,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,గోవింద్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు హక్కులు సాధించిన అంబేద్కర్ సేవలు,సామాజిక సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఏర్పాటుకు సహకరించిన పట్నం రాయగిరి కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ సూదగాని మల్లేష్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్,దూదిపాల రవీందర్ రెడ్డి, సూదగాని జయరాములు,అరవింద్ రెడ్డి,నర్సిరెడ్డి,ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సోమశేఖర్,నిమ్స్ ఆసుపత్రి సుశీల కుమారి,రాయగిరి జ్ఞానేశ్వర్,మంద శంకర్,జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి,జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్,కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు,స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాల విడుదల..

**- ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్..**





**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14:** ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నేటి (ఏప్రిల్ 14, 2026) నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించే కరపత్రాలను ఆయన అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించాలని సూచించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు, నివారణోపాయాల గురించి ప్రజలకు వివరించే ఉద్దేశంతో ఈ ప్రచురణలను రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.జయరాం, ఎల్.ఎఫ్.ఎఫ్ టి. సుంగన్న, ఎఫ్.ఎఫ్.టి ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పోలీసుల మానవతా దృక్పథం..!

**- రోడ్లపై ఉన్న గుంతలను చదును చేయించిన ఎస్సై**





**హుస్నాబాద్ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్):** హుస్నాబాద్ పోలీస్ అధికారులు మానవతా దృక్పథంతో రోడ్లపై ఉన్న గుంతలను చదును చేసి పూడ్చివేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఏసీపీ సదానందం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్ మరియు సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం అక్కడికి చేరుకున్న ప్రజలు మరియు వాహనదారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కేవలం అవగాహనకే పరిమితం కాకుండా, ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా పోలీస్ శాఖ చొరవ చూపింది. ప్రమాదాలకు నిలయంగా మారిన మిర్జాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న గుంతలను, ఎత్తుపల్లాలను గ్రావెల్‌తో చదును చేయించారు. దీనివల్ల వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ పి. లక్ష్మా రెడ్డి, పోలీస్ బృందం పాల్గొన్నారు.

# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం - మంత్రి వెంకట రెడ్డి





**నల్లగొండ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్)** చదువుతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అందరూ చదువుకోవాలి రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు .నల్గొండ జిల్లా కేంద్రం లో నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలకు నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఐఏఎస్ లతో కలిసి హాజరై మర్రిగూడ బై పాస్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందని అందరూ చదువుకోవాలని చదువుపై ఉన్న ప్రేమతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడ స్కూల్, జూనియర్ కాలేజి కట్టించామన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదనీ కుల మతాలకు అతీతంగా అందరికి రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. నియోజక వర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ మంజూరు చేశామని,డి ఈ ఓ ఆఫీస్ చౌరస్తాను సుందరీకరించి డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ చౌరస్తాగా నామకరణం చేస్తామన్నారు .అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలో 70 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబెద్కర్,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను,10.75 కోట్ల రూపాయలతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంబించారు.

# సంస్థాన్ నారాయణపురంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**-మండల కేంద్రంలో ఘనంగా నిర్వహణ**

**- సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపు**






**సంస్థాన్ నారాయణపురం ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ధరణి సాయిలు,బల్లెం రామస్వామి,మందుగుల బాలకృష్ణ,మహేశ్వరం స్వామి,గుండమల్ల రమేష్,కట్ట కృష్ణ,గుండమల కృష్ణయ్య, కట్ట బౌరేష్,మందుగుల శ్రీనివాస్,మహేశ్వరం సంజీవ,గుండమల్ల లింగస్వామి,ఏమ యాదయ్య ,ఈసం శివకుమార్, నరేష్ ,నాగరాజు,తదితరులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

## - సర్పంచ్ పెంజర్ల మమత నరసింహ యాదవ్



**శివ్వంపేట, ఏప్రిల్ 14 ( ప్రజా దర్బార్ ) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ విద్యార్థి మహేష్ యాదవ్ ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసిలో వేయికి మార్కులకు గాను 992 మార్కులు తెచ్చుకొని స్టేట్ 5వ ర్యాంకు సాధించి గుండ్లపల్లి గ్రామానికి మంచి పేరు తెచ్చిన మహేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ చేతులు మీదుగా పాలకవర్గ సభ్యులు కలిసి శాలువతో సన్మానం చేసి అభినందించారు. ఇదేవిధంగా ఇంటర్ ఫస్టియర్ నందు స్టేట్ ర్యాంక్ తెచ్చిన పెంజర్ల రకేష్ యాదవ్, బోల దీక్షిత, పెంజర్ల వరుణ్ యాదవ్, తాళ్ల వెంకటేష్ గౌడ్, మంచి మార్కులు తెచ్చినందున వారిని కూడా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్, ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, బోల సదానందం, ఇందూరు మంజుల రాజు, ఎల్కంటి వినోద్ కుమార్, చిట్టబోయిన శంకర్ యాదవ్, బజారి శ్రీనివాస్ రెడ్డి ,కోమటి కిష్టయ్య, మస్కూరి దుర్గయ్య, నాగులపల్లి నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ఇంద్రయ్యకు ప్రభుత్వ విప్ సత్కారం



**యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 14(ప్రజాదర్బార్)** తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గడిపే ఇంద్రయ్యను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఉపాధి హామీ పనిలో అత్యధికంగా ఎన్.ఎం.ఎం. ఎస్ ద్వారా హాజరు పంపుతూ అత్యధిక కూలీలతో పనిచేసి జిల్లా టాపర్గా నిలిచినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పిఆర్ఓ ఆదిమూలం సురేష్ పాల్గొన్నారు

# దళారులను నమ్మి మోసపోవద్దు

## -వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు



**గుండాల ప్రజాదర్బార్,ఏప్రిల్ 14:** రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు సూచించారు.మంగళవారం మండలంలోని అనంతారం ,సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం, మాసాన్‌పల్లి, మరిపడిగ,తురకల షాపురం,వస్తా కొండూరు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర పొందాలని అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉ ందని తెలిపారు.కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ నాగయ్య, సర్పంచులు ,సెంటర్ ఇంచార్జీలు,రైతులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన అదనపు కలెక్టర్ గా చిత్రు..


## - జిల్లా కలెక్టర్ ను కలిసి బాధ్యతల స్వీకరణ..



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14:**జిల్లాకు నూతనంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.ఎస్. చిత్రు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పనుల పురోగతి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఇందులో ఏవో వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు అందరికీ మార్గదర్శకం

## -మోటకొండూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మోటకొండూరు ప్రజాదర్బార్ ఏప్రిల్ 14**:మోటకొండూరు మండల కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్,ఎస్ఐ అశోక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సురపంగా శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని,ఆయన రచించిన రాజ్యాంగం వల్లే భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని అన్నారు. ప్రతి ఇంట్లో రాజ్యాంగం ఉండేలా అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం రోడ్డు భద్రతపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరు యాదగిరి,ఉప సర్పంచ్ వంగాల నిఖిత,పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్,కొంతం మోహన్ రెడ్డి,బొట్ల యాదగిరి,బోట్ల నరసింహ,కొల్లూరు మొగులయ్య,వంగపల్లి ఉప్పలయ్య,వంగపల్లి మహేందర్,బొట్ల శ్రీనివాస్,బోట్ల నరేష్,పాండు,వంగపల్లి అజయ్ ,వంగపల్లి శ్రీకాంత్,జహంగీర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజం నిర్మాణం

## -భువనగిరిలో జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపు







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:** డా.బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.విద్య,సామాజిక చైతన్యంతోనే సమాజంలో మార్పు సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు,వెంకా రెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ వాణి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం...

## - జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**కొమురవెల్లి ఏప్రిల్ 14(ప్రజాదర్బార్)**:చలివేంద్రం ఏర్పాటు చెయ్యడం అభినందనీయమని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి మండల కేంద్రానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తి తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిద్ధప్ప బిక్షపతి, ఆంజనేయులు, గురువయ్య, కిష్టయ్య, శ్రీధర్ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి

## -అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పిలుపు



**గుండాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 14**:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు .మంగళవారం మరిపడిగ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మెయిన్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.మహనీయుల విగ్రహాలు,వారి జీవిత చరిత్రలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ రవికుమార్, ఉప సర్పంచ్ చొప్పరి సోమయ్య,విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు పానుగంటి విజయ్,ఉపాధ్యక్షుడు పానుగంటి నరసింహ,యూత్ అధ్యక్షుడు సురేష్, గౌరవాధ్యక్షుడు తాండ్ర శోభన్ బాబు,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో అంబేద్కర్ జయంతి వేడుకల

## -యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి : డిపో మేనేజర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 14**:డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీకృష్ణ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డిపో మేనేజర్ మురళీకృష్ణ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.యువత ఆయన ఆలోచనలు,సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ కార్మిక సంఘ్ యూనియన్ డిపో కార్యదర్శి కొలను చెలిమి లవయ్య,ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి సోకం వెంకన్న,ఎస్సీ,ఎస్టీ డిపో కార్యదర్శి ఏడవెల్లి స్వామి,ఆర్టీసీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

## - బాబాసాహెబ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

## - మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు

**పాలకీడు, ప్రజాదర్బార్ (ఏప్రిల్ 14 )**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, కులమతాలకు అతీతంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,విద్య ద్వారానే అభ్యున్నతి సాధ్యమని నమ్మిన ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కె బాల సైదా, మహిళా కాంగ్రెస్ జ్యోతి, శ్రీకాంత్,, మల్లేష్, ప్రేమ్ కుమార్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**నస్పూర్ ఏప్రిల్ 14 (ప్రజాదర్బార్) :** శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటానికి జీఎం మునిగంటి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం అంబేద్కర్ విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన సింగరేణి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భారత రాజ్యాంగ ప్రవేశికను అందరిచేత పఠింపచేసిన చిన్నారులను అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అనంతరం జిఎం మాట్లా డుతూ... అంటరానితనం నిర్మూలనకు కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ ఒక గొప్ప సంఘ సంస్కర్త అణగారిన దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డా మహనీయుడాని అన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే బలహీన వర్గాలకు ఉన్నత అవకాశాలు, సామాజిక న్యాయం, సమానత్వం సాధ్యమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఉద్యోగుల సంఘం బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండే రావు, సీనియర్ పీఓ సురేందర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గన్నారు.

# సర్వేల్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

## -యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి




**సంస్థాన్ నారాయణపురం ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:** సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను దళిత విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ చిలకరాజు చందన రాజు, ఎస్సై జగన్ ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం,సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,దళిత యువత సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చింతపల్లి ఏప్రిల్ 14 ప్రజాదర్బార్** చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు కలిసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సభ నిర్వహించారు. ప్రసంగాల్లో అంబేద్కర్ గారు సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా ఆయన ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.






Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com